17వ వసంతంలోకి

సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్

శుక్రవారం 12 జూలై 2024 పేజీలు 9

## ప్రభుత్వ పాఠశాలలను

# తీర్చిదిద్దడమే బాధ్యత



### కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దడం మనందరి బాధ్యతఅని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పురోగతిపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మండలాల వారిగా పనుల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ

మిగతా 2లో

# సూపర్ మార్కెట్ సీజ్

- కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ విజేత సూపర్ మార్కెట్ సీజ్
- అక్రమ నిర్మాణమని కూల్చివేతకు కోర్టు ఆదేశం




కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని విజేత సూపర్ మార్కెట్ ను గురువారం జిహెచ్ఎంసి అధికారులు సీజ్ చేశారు. కొండాపూర్ రాఘవేంద్ర కాలనీలోని హై టెన్షన్ రహదారికి ఆనుకొని ఉన్న విజేత సూపర్ మార్కెట్ అక్రమ నిర్మాణమని, సదరు నిర్మాణాన్ని కూల్చివేయాలని కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ఈ క్రమంలో శేరిలింగంపల్లి టౌన్ ప్లానింగ్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం

మిగతా 2లో

## బాగ్ లింగంపల్లిలో

# ఆమ్రాపాలి పర్యటన

### సుందరయ్య పార్క్‌లో వాకర్స్ సమస్యను వెంటనే పరిష్కరించాలన్న కమిషనర్



హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి); బాగ్ లింగంపల్లి సుందరయ్య పార్క్ లో ఉన్న సమస్యలకు వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆమ్రపాలి కాట అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జోనల్ కమిషనర్ రవి కిరణ్ తో కలిసి సుందరయ్య పార్క్, మదర్ డైరీ పార్క్, వి.ఎస్.టి నుండి బాగ్ లింగంపల్లి వరకు ఫేస్ 2 ఫ్లైఓవర్ ప్రతిపాదిత నిర్మాణ స్థలాన్ని కమిషనర్ ఆమ్రపాలి కాట పరిశీలించారు. సుందరయ్య పార్క్ లో వర్షపు నీరు నిలువడం మూలంగా ఇబ్బందులు వస్తున్నాయని, దాంతో పాటు టాయిలెట్ మరమ్మత్తులు

మిగతా 2లో

## మచ్చబొల్లారం రైల్వే గేట్ ఎల్‌సి 250,

# ఆర్‌యుబి పనులను పరిశీలించిన ఎంపి



ఆల్వాల్, మేజర్ న్యూస్ : ఆల్వాల్ సర్కిల్ మచ్చబోల్లారం రైల్వే గేట్ ఎల్‌సి 250, ఆర్‌యుబి పనులను మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్, సంబంధిత రైల్వే అధికారులతో కలసి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పార్లమెంట్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు, ప్రజలు చాలా కాలంగా ఈ సమస్యతో ఇబ్బందిపడుతుందటం, ఆర్‌యుబి పనులు అసంపూర్ణంగా ఉండటం వల్ల ప్రజలు పడుతున్న భాధలను దృష్టిలోయుంచుకొని పనులను త్వరిత గతిన పూర్తి చేయించా లనే సంకల్పంతో పరిశీలిస్తున్నామని అన్నారు. ఈ రోడ్డు రాజీవ్ రహదారి ఎన్. హెచ్.44, కు అతి సమీపంలోఉన్నందున ప్రజలకు సౌకర్యంగా ఉనారుందని తెలిపారు. పనుల్లో జాప్యానికి కారణాలను,

మిగతా 2లో

# సూపర్ మార్కెట్ సీజ్






**మొదటి పేజి తరువాయి :**ఆధ్వర్యంలో సూపర్ మార్కెట్ ను మూసి వేయించి సదురు భవనాన్ని సీజ్ చేశారు. శేరిలింగంపల్లి మండలం కొండాపూర్ రాఘవేంద్ర కాలనీ హై టెన్షన్ రహదారిపై ఏర్పాటు చేసిన విజేత సూపర్ మార్కెట్ నిర్మాణం అక్రమ నిర్మాణం అంటూ కుమార్ యాదవ్ అనే వ్యక్తి జిహెచ్ఎంసి అధికారులకు ఫిర్యాదు చేయడంతో పాటు కోర్టును ఆశ్రయించాడు.కుమార్ యాదవ్ ఫిర్యాదు పై స్పందించిన కోర్టు సదరు నిర్మాణాన్ని కూల్చివేయాలని శేరిలింగంపల్లి డిప్యూటీ కమిషనర్ ను ఆదేశించింది. కోర్టు ఉత్తర్వులపై స్థల యజమాని హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశాడు. కూల్చివేత ఉత్తర్వులపై సిటీ స్మాల్ కాసెస్ కోర్టు స్టేటస్కో ఇచ్చింది. కోర్టు ఇచ్చిన స్టేటస్ కో వేకెట్ కాగా, జిహెచ్ఎంసి అధికారులు సైతం సదరు అక్రమ నిర్మాణంపై రెండుసార్లు నోటీసులు జారీ చేశారు. చివరికి స్టేటస్ కో వేకెట్ కావడంతో శేరిలి ంగంపల్లి సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ డిఈ విశాలాక్షి ఆధ్వర్యంలో గురువారం విజేత సూపర్ మార్కెట్ ను సీజ్ చేశారు.

## వాసవి నగర్ కాలనీలో పర్యటన - ఎమ్మెల్యే శ్రీ గణేష్





సికింద్రాబాద్,మేజర్‌న్యూస్ : కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలోని వాసవి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఏర్పాటుచేసిన సమావేశానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరయ్యారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ మాట్లాడుతూ ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి హాజరు కావడం చాలా సంతోషంగా ఉంది అని అన్నారు.మీ అందరి సహకారంతోనే తాను ఈరోజు మీకు సేవ చేసే అవకాశం కల్పించినందుకు మీ అందరికీ పేరుపేరునా నా కృతజ్ఞతలు తెలువుకుంటున్నాను, అని అన్నారు. అసోసియేషన్ వారందరూ కలిసి డ్రైనేజ్,రోడ్లు,మంచినీరు సదుపాయం,దోమల బెడద ఎక్కువగా ఉందని ఎమ్మెల్యే శ్రీ గణేష్ దృష్టికి తీసుకువచ్చారు.మీ సమస్యలు అన్ని సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సభాముఖంగా హామీ ఇచ్చారు. డ్రైనేజ్ లైన్, రోడ్డుపైనే చెత్త,వీటన్నింటినీ పరిశీలించారు,ఈ సమస్యలన్నింటినీ పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు జై. నాగశ్వర్ రావు, ఉపాధ్యక్షుడు బొజ్జ అజయ్,అసోసియేషన్ సభ్యులు తెలుకుంట అరుణ్ జ్యోతి సతీష్ గుప్తా,భాస్కర్, కోట నాగేశ్వరరావు, రేపాల వెంకటేశ్వర్లు,రవికాంత్,తెరాల శ్రీనివాస్,అమర్నాథ్,వసుంధర అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గోల్కొండ కోటలోని శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారికి రెండో బోనంను సమర్పించిన భక్త జనులు

### వేలాదిగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన భక్తులు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గోల్కొండ కోటలోని చారిత్రాత్మకమైన శ్రీ జగదాంబిక మహంకాళి అమ్మవారి రెండో బోనం గురువారం అమ్మవారి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జంట నగరంతోపాటు శివారు ప్రాంతాలనుంచి,ఇతర జిల్లాలనుంచికూడ వేలాది మంది భక్తులు తరలివచ్చి,అమ్మవారిని దర్శించుకుని తమ మొక్కుబడులను తీర్చుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేకంగా సాకను సమర్పించి, అనంతరం కుటుంబ సమేతంగా తొట్టెలను, అమ్మవారికి బోనంను సమర్పించి, తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా



అమ్మవారి బోనాల వెంట డప్పు వాయిద్యాలు,పోతరాజుల విన్యాసాలు,శివసత్తుల



సీగాలతో గోల్కొండ కోట భక్తుల రాకతో దద్దరిల్లిపోయింది. అదేవిధంగా అమ్మవారి రెండో బోనంకు సంబంధించి భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా ఆలయ కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసరాజు కోవెల,ఉత్సవ కమిటీ చైర్మన్ కాంత అర్వింద్ మహేష్‌కుమార్, ఆలయ పూజారి సురేష్ చారిల ఆధ్వర్యంలో భక్తులకు ఏలాంటి అసౌకర్యంకలుగకుండా అన్ని ఏర్పాట్లు చేపట్టారు. ఏలాంటి అవాంఛనీయమైన సంఘటనలు చోటుచేసుకోకుండా సౌత్ అండ్ వెస్ట్ జోన్ అదనపు డి.సి.పి. అశ్వాక్ పర్యవేక్షణలో, గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. సయ్యద్ ఫయాజ్, కిషన్‌కుమార్‌ల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

## బాగ్ లింగంపల్లిలో ఆమ్రాపాలి పర్యటన

**మొదటి పేజి తరువాయి :** చేపట్టాలని వాకర్స్ కమిషనర్ ను కోరగా వాకర్స్ సూచించిన సమస్యలు వెంటనే పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. ఎస్.ఎన్.డి.పి నాలా పనులు కూడా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మదర్ డైరీ పార్కు అభివృద్ధికి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. వి.ఎస్.టి నుండి బాగ్ లింగంపల్లి వరకు రెండు దశల్లో ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టాలని గతంలో నిర్ణయించారు. అయితే మొదటి దశలో ఇందిరాపార్కు నుండి వి ఎస్ టి వరకు చేపట్టిన స్టీల్ బ్రిడ్జి అందుబాటులోకి వచ్చింది.

## ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దడమే బాధ్యత

**మొదటి పేజి తరువాయి :** ప్రభుత్వ పాఠశాలలను సుందరంగా తీర్చిదిద్దవల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని, అందుకోసం అధికారులందరు త పస్సుల పనిచేసి పనులను పూర్తి చేయాలన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలద్వారా పాఠశాలల్లో చేపట్టిన మైనర్ రిపేర్,ఎలక్ట్రిఫికేషన్,డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్,రెన్నోవేషన్ పనులు 80శాతంవరకు పూర్తి అయిన వాటిని వారం రోజుల్లోగా, మిగతా పాఠశాలల్లో పనులను 15 రోజుల్లోగా అధికారులు సమన్వయంతో పనిచేసి పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలోని 384 అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని,పనులు పూర్తి అయిన పనులకు వర్క్ కంప్లేషన్ సర్టిఫికేట్‌ను సమర్పించాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి,టి.జి.ఈడబ్ల్యుడి ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ షఫీ మియా, టిజిఎమ్మెస్ ఐడిసి ఎగ్జిట్ ఇంజనీర్లు చలపతిరావు, డిప్యూటీ ఐ.ఓఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

## మచ్చబొల్లారం రైల్వే గేట్ ఎల్‌సి 250,
## ఆర్‌యుబి పనులను పరిశీలించిన ఎంపి



**మొదటి పేజి తరువాయి :**

అధికారులను అడిగి తెలుసుకున్నారు. అధికారులు ఆర్‌యుబి పనులకు రూపొందించిన ప్రణాళికలు, ప్రతి పాదనలను ఆయనకు వివరించారు. వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని, అందుకు అవసరమైన సహకారం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మచ్చబోల్లారం డివిజన్ అధ్యక్షులు అజయ్ రెడ్డి, కరుణశ్రీ, మహేష్ రాజ్, మాణిక్య రెడ్డి,మాచర్ల శ్రీనివాస్, ఉదయ్ ప్రకాష్, వినయ్ శంకర్, రాజేంద్రచారి, అనురాధ, విక్రమ్ రెడ్డి, రాజిరెడ్డి, సునీల్ ఉన్యాల్, దండుగుల తదితరులు పాల్గొన్నారు

## పోలీస్ అధికారులతో సమావేశం
### ఎమ్మెల్యే శ్రీ గణేష్



కంటోన్మెంట్ మేజర్ న్యూస్; కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆయన క్యాంపు కార్యాలయంలో పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ గణేష్ మాట్లాడుతూ ఏటువంటి పక్షపాతం లేకుండా పోలీస్ వ్యవస్థ పనిచేయాలని పోలీస్ స్టేషన్ వచ్చిన ప్రతి ఒక్కరికి న్యాయం జరిగేలా చూడాలని, కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలో శాంతి భద్రతలను సక్రమంగా కాపాడాలని పోలీస్ అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో తిరుమలగిరి ఏ.సి.పి రమేష్ , తిరుమలగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగరాజు,కార్ఖానా సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , బొల్లారం సబ్ ఇన్స్పెక్టర్ రామకృష్ణ , పాల్గొన్నారు.

# రోగి స్పృహలో ఉండగానే బ్రెయిన్ సర్జరీ చేసిన నాంపల్లిలోని కేర్ ఆసుపత్రి డాక్టర్లు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ఃనాంపల్లిలోని కేర్ ఆసుపత్రిలో సీనియర్ కన్సల్టెంట్–న్యూరో సర్జరీ డా. కె. వంశీకృష్ణ నిపుణుల ఆధ్వర్యంలో ఓ 68ఏళ్ళ మహిళాకు పేషంట్‌కు మత్తు మందు ఇవ్వకుండానే బ్రెయిన్ సర్జరీ చే సి సరికొత్త రికార్డును సృష్టించారు. ఈ సందర్భంగా డా. వంశీ కృష్ణ మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న ఆ మహిళా కేర్ ఆసుపత్రిలో చేరిందని,రోగి మెదడులోని కణితిని తొలగించి,ఆపరేషన్‌ను విజయవంతం చేసినట్లు ఆయన చెప్పారు. ఆపరేషన్‌ను నిర్వహించిన వారిలో డా. అరుణ్‌రెడ్డి,డా. భవాని ప్రసాద్,డా. ఇర్ఫాన్ అహ్మద్ బృందం రంగంలోకి దిగి రోగిని మెలకువగా ఉంచి,సర్జరీ చేయడం జరిగిందన్నారు. తమ ఆసుపత్రిలో అత్యాధునీకమైన సాంకేతిక పరిజ్ఞానంలో పెట్టుబడులు పెట్టడంద్వారా,నిరంతర అభ్యాసన,పరిశోధనలను తాము ప్రోత్సహిస్తున్నామన్నారు. తమ రోగులకు ఉత్తమ ఫలితాలను అందించడానికి తమ వైద్య బృందం నిరంతరం ముందుంటుందన్నారు.

# ప్రజలకు వైద్య సేవలందించేందుకు టిమ్స్ త్వరతగతిన పూర్తిచేయాలి

▶▶ ఆల్వాల్, బొల్లారం టిమ్స్ నిర్మాణ పనులను పరిశీలించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ ▶▶ సెప్టెంబర్ 2025వరకు అన్ని హంగులతో ఆసుపత్రి సిద్ధం





ఆల్వాల్, బొల్లారం, మేజర్ న్యూస్ : ఆల్వాల్ బొల్లారం లో నూతనం గా నిర్మాణం చేస్తున్న తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సస్ (టిమ్స్) ఆసుపత్రిని నిన్న బుధవారం కంటోన్ మెంట్ ఎమ్ ఎల్ ఏ., గణేష్, నిర్మాణ ఇంజనీర్స్, కాంట్రాక్టర్, అధికారులతో కలసి పరిశిలిన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి ప్రజల ఆరోగ్య అవసరాలకోసం నూతనంగా నిర్మాణం చేస్తున్న టిమ్స్ ఆసుపత్రి నిర్మాణం చెయ్యడం జరుగుతుందని, దీనిని ఎక్కడా నాన్యాతలో లోపాలు లేకుండా అనుకున్న సమయానికి అందించి ప్రజల ఆరోగ్య అవసరాలు తీర్చేందుకు అన్ని వసతులతో ప్రజలకు అందుంచాలని అన్నారు. పనులు ఏ విధంగా జరుగుతున్నాయి, ఏ దశలో ఉన్నాయి, కాంట్రాక్టర్స్ కు చెల్లింపులు జరుగుతున్నాయా లేదా, ఒప్పందం ప్రకారం ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందా? లేదా? అనే విషయాలను ఆర్ బి అధికారులు, ఇంజనీర్లు కాంట్రాక్టర్ తోకలసి సమీక్షించడం జరిగిందని వివరించారు. నిర్మాణం విషయం లో జాప్యం జరుగకుండా ముఖ్యమంత్రి గారి తో చర్చించి కాంట్రాక్టర్ కు సహకార్నామని,అనుకున్న ప్రకారం సెప్టెంబర్ 2025, నాటికి పూర్తి స్థాయి ఏర్పాట్లతో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఇంజనీర్లు, కాంట్రాక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్



రహ్మత్‌నగర్ , మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని ఎస్పీఆర్‌హిల్స్‌లో నిర్మామాణమవుతున్న రిజర్వాయర్ పనులను జలమండలి శాఖ అధికారులతో కలిసి స్థానిక కార్పొరేటర్ సీఎన్.రెడ్డి పరిశీలించారు. ఈ మేరకు నిర్మాణాన్ని పర్యేవేక్షిస్తున్న వాటర్‌వర్క్స్ మేనజర్ రాజేందర్, ఎస్పీఆర్‌హిల్స్ పరిసర బస్తీల కాంగ్రేస్ పార్టీ నాయకులతో కలిసి సీఎన్.రెడ్డి గురువారం రిజర్వాయర్ నిర్మాణ పనులను పరిశీలించి నాణ్యత అలాగే ఎంత కాలంలో పనులు పూర్తి అవుతాయన్న విషయాలపై వాకబు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజల నీటి కష్టాలు తీర్చాలన్న సంకల్పముతో రిజర్వాయర్ నిర్మాణ విషయంతో కొన్ని రోజుల క్రితం ఆ శాఖ ఎండీ అశోక్ రెడ్డిని కలిసి త్వరగా పూర్తి చేయాలని కోరడం జరిగింది. వారు ఇచ్చిన హామీ మేరకు పనులు వేఘంగా సాగుతున్నాయి రెండు మాసాల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చే విధంగా కార్యచరణ రూపొందించి ఆ దిశగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 11 కోట్ల నిధులతో చేపట్టిన ఈ రిజర్వాయర్ ద్వార 30 లక్షల లీటర్లు (3ఝుజూ)నీరు సరఫరా అవుతూ 51 బస్తీల ప్రజలు ఎదుర్కుటున్న నీటి కష్టాలు శాశ్వతంగా దూరం కానున్నాయని సీఎన్.రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు వేముల యాదయ్య, అడువయ్య, జ్ఞానేశ్వర్, శాంతకుమార్, రవిందర్ రెడ్డి , మన్సూర్, సింగారి శ్రీనివాస్, గొలుసుల ఎల్లయ్య, జగన్, భాస్కర్, ఆండాలమ్మ, వసంతకుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొడ్రాయి శంకుస్థాపన ఉత్సవాలు



ఎర్రగడ్డ, మేజర్ న్యూస్. డివిజన్ పరిధిలోని హేమావతినగర్‌లో బొడ్రాయి శంకుస్థాపన ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గురువారం జరిగిన కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ ముఖ్యఅతిథిగా పాల్గొని స్థానిక అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా బస్తీ కమిటీ నాయకులు సంజీవను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సంజీవ మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి జూబ్లీహిల్స్ ఎమ్మేల్యే మాగంటి గోపీనాథ్ కులమతాలకతీతంగా అన్ని ప్రార్ధన మందిరాలను అభివృద్ధి పరుచడానికి ఎంతో కృషి చేస్తున్నారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని దేవాలయాలల్లో ఉన్న సమస్యల పరిష్కారానికి అన్ని చర్యలు తీసుకుంటున్నారని తెలుపుతూ తెలంగాణ పల్లేల్లో ఉన్న బొడ్రాయి సంస్కృతిని నేడు నగరంలోని హెమావతినగర్ బస్తీ నాయకులు ఆచరించడం ఎంతో ఆనందాన్ని కల్గించందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ కమిటీ అధ్యక్ష్యులు కే.బాలు, చైర్మెన్ యాదగిరి, నర్సింగ్ రావు, కోశాధికారి దస్తగిర్, కమిటీ సభ్యులు జంగి, టింకు, రాము, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశోధనలపై ఆసక్తి చూపాలి : కె.యం.ప్రతాప్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : విద్యార్థులు చదువుతోపాటు పరిశోధనలపై ఆసక్తి చూపాలని కె.యం.ప్రతాప్ అన్నారు. గురువారం 127 రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని నందనగర్ కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్కూల్ మేనేజ్మెంట్ వారు, కె ఐ ల్యాబ్స్ వారితో పాఠశాల సైన్స్ పాఠ్యపుస్తకాలలో ఉన్న అంశాలపై పరిశోధనలు చేసి చూపించారు. విద్యార్థులతో కూడా పరిశోధనలను చేయించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించే ఆయన ప్రసంగించారు. శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని విద్యార్థులకు పాఠశాల విద్య నుంచే అందించాలన్నారు. విద్యతోపాటు పరిశోధనలు చేయించి అవగాహన కల్పించాలన్నారు. చక్కటి కార్యక్రమాలను నిర్వహిస్తూ, విద్యార్థులకు మేదోశక్తిని పెంపొందిస్తున్నందుకు కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ మేనేజ్మెంట్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో కృాఎష్ణవేణి టాలెంట్ స్కూల్ ఉపాధ్యాయులు, కె ఐ ల్యాబ్స్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎర్రగడ్డ.. తెలంగాణ రాష్ట్ర బీసి ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్‌గా నియమితులైన నూతి శ్రీకాంత్ గౌడ్‌ను గురువారం మాసబ్‌ట్యాంక్‌లోని తన కార్యాలయంలో కలిసి అభినందనలు తెలిపిన ఎర్రగడ్డ డివిజన్ కాంగ్రేస్ నాయకులు రవి గౌడ్, ఎర్రకృష్ణ కుమార్, మోసీన్, షేక్‌పేట డివిజన్ అధ్యక్ష్యులు సత్తి, రమేష్ నాయక్

## ఇండియాఫస్ట్ లైఫ్ వరుణ్ గుప్తా ప్రెసిడెంట్, సీడీఓ బ్యాంక్ అస్యూరెన్సు సుమీత్ సాహ్ని ప్రెసిడెంట్, సీడీఓ ఏజెన్సీ, అలయన్స్‌గా నియమితులయ్యారు

హైదరాబాద్ మేజర్ న్యూస్ : ఇండియాఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ (ఇండియాఫస్ట్ లైఫ్) బ్యాంక్ అస్యూరెన్సు ప్రెసిడెంట్ ,చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ గా వరుణ్ గుప్తా మరియు ఏజెన్సీ, అలయన్స్ ప్రెసిడెంట్ చీఫ్ డిస్ట్రిబ్యూషన్ ఆఫీసర్ మీత్ సాహ్నిని నియమించినట్లు సంస్థ ప్రకటించింది. ఈ నూతన నియామకాలు కంపెనీ వృాఎద్ధి ప్రణాళికలకు అనుగుణంగా పంపిణీ నెట్వర్క్ను మరింత బలోపేతం చేయడంలో భాగంగా ఉన్నాయి. ఈ సందర్భంగా ఇండియాఫస్ట్ లైఫ్ మేనేజింగ్ డైరెక్టర్, సీఈఓ రుషబ్ గాంధీ మాట్లాడుతూ, మా నాయకత్వ బృాఎందంలోకి వరుణ్ మరియు సుమీత్లను స్వాగతిస్తున్నాను. బలమైన పంపిణీ నెట్వర్క్ను నిర్మించడంలో మరియు దానిని సమగ్రంగా నిర్వహించడంలో వారి అనుభవం మరియు నైపుణ్యం మా వ్యూహాత్మక వృాఎద్ధి కార్యక్రమాలను కొనసాగించడంలో కీలకంగా ఉంటుంది. వరుణ్ మరియు సుమీత్ యొక్క సుస్థిరమైన మరియు విలువతో నడిచే వ్యాపారాన్ని నిర్మించడంలో ఇండియాఫస్ట్ లైఫ్ యొక్క ప్రజలు మొదలు మరియు కస్టమర్ మొదలు సిద్ధాంతాలతో చక్కగా సరిపోయింది. భారతదేశంలో ప్రముఖ జీవిత బీమా సంస్థగా ఎదిగే దిశగా మా ప్రయాణంలో వారి సహకారం కీలకం అవుతుందని నేను విశ్వసిస్తున్నాను అని తెలిపారు. వరుణ్ గుప్తా బలమైన ఫండమెంటల్స్తో వ్యాపారాలను నిర్మించడంలో 27 సంవత్సరాలకు పైగా అనుభవంతో వచ్చారు. అతను గతంలో మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్లో కీలక నాయకత్వ పాత్రలలో 23 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగి ఉన్నాడు. వరుణ్ అనేక సంవత్సరాలుగా అత్యుత్తమ పనితీరును కనబరిచే బృాఎందాలను ఏర్పరచడమే కాకుండా వివిధ స్థాయిలలో మార్పు పంపిణీ పరివర్తనకు నాయకత్వం వహించాడు. తన నూతన పాత్రలో, ఇండియాఫస్ట్ లైఫ్ యొక్క బ్యాంకస్యూరెన్స్ భాగస్వామ్యాలకు నాయకత్వం వహించడానికి మరియు బలమైన పంపిణీ నెట్వర్క్ను పెంచుకోవడానికి కొత్త సంబంధాలను పెంపొందించడానికి వరుణ్ బాధ్యత వహిస్తాడు.సుమీత్ సాహ్ని జీవిత బీమా పరిశ్రమలో 26 సంవత్సరాలకు పైగా అనుభవాన్ని కలిగి ఉన్నాడు. అతను గతంలో ఆదిత్య బిర్లా సన్ లైఫ్ ఇన్సూరెన్స్, ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్సూరెన్స్ మరియు మాక్స్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి సంస్థలతో పనిచేసి ఉన్నాడు. సుమీత్ ఏజెన్సీ మరియు భాగస్వామ్య ఛానెల్లను నిర్మించడం మరియు స్కేలింగ్ చేయడం, వ్యాపార వృాఎద్ధి మరియు లాభదాయకతను పెంచడం వంటి విభిన్న బృాఎందాలను నడిపించడంలో నిరూపితమైన ట్రాక్ రికార్డ్ను కలిగి ఉన్నాడు. తన కొత్త పాత్రలో, సుమీత్ ఇండియా ఫస్ట్ లైఫ్లో ఏజెన్సీ ,అలయన్స్ ఛానెల్ని నిర్మించే బాధ్యత వహిస్తాడు.బలమైన నాయకత్వ బృాఎందంతో, ఇండియాఫస్ట్ లైఫ్ నిరంతర విజయం మరియు వృాఎద్ధికి సిద్ధంగా ఉంది.

# న్యాయవ్యవస్థలో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

## ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యను కలిసిన లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నర్రి స్వామి కురుమ



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ సభ్యులు బీర్ల ఐలయ్య నీ లాయర్స్ పోరం పర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రముఖ హైకోర్టు న్యాయవాది నర్రి స్వామి కురుమ గురువారం మర్యాదపూర్వకంగా కలిసారు. న్యాయవ్యవస్థలోని పాలుసమస్యల పైన చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు లాయర్స్ పోరంపర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని న్యాయవ్యవస్థలో ప్రధానంగా జరుగుతున్న అన్యాయాల మీద దృష్టిసారించాలని ఆయనను కోరారు.ముఖ్యంగా నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం న్యాయవ్యవస్థలోని తెలంగాణ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ అధికారులు పీపీల నియమాకంలో ఏపీపీల నియమా అకౌంట్లు నిబంధనలను తుంగలో తొక్కి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.వారిపై సరైన విచారణ జరిపించాలని మరియు క్యాడర్ పీపీల ట్రాన్స్ఫర్ విషయంలో గత పది సంవత్సరాలుగా హైదరాబాదులో పనిచేస్తున్న వారిని రొటేషన్ విధానంలో జిల్లాస్థాయిలోని కోర్టులకు ట్రాన్స్ఫర్ చేయవలసిన అవసరం ఉన్నదన్నారు. వివిధ జిల్లాలో పనిచేస్తున్నటువంటి వాళ్ళని హైదరాబాదులో పోస్టింగ్ ఇవ్వాల్సిన అవసరం ఉన్నదని, అడ్వకేట్ గా ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు ప్రతి బార్ అసోసియేషన్ నుంచి టెన్యూర్ పీపీలుగా అవకాశాలు కల్పించవలసిన బాధ్యత ఉందన్నారు.ఇలాంటి విషయాలు అన్నిటిని కూడా తుంగలో తొక్కి తెలంగాణ రాష్ట్ర ప్రాసిక్యూషన్ ఆఫ్ డైరెక్టర్ గా పనిచేస్తున్నటువంటి వ్యక్తి తన ఇష్టానుసారం జీవోలని సృష్టించి ప్రాక్టీసింగ్ అడ్వకేట్ కి దక్కవలసినటువంటి పోస్ట్ తెలంగాణ ప్రాసిక్యూషన్ ఆఫ్ డైరెక్టర్ ని నాన్ ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్ మరియు నాన్ లోకల్ వ్యక్తులకు రాజకీయ ప్రలోభాలతో ఇవ్వడం జరిగిందనీ వివరించారు. కాబట్టి వీటన్నిటి పైన సమగ్ర విచారణ జరిపించాలని మా లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర కమిటీ తరఫున డిమాండ్ చేస్తున్నామని తెలియజేశారు.మా యొక్క డిమాండ్లను విన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చిప్ విప్ బిర్లా ఐలయ్య కురుమ వీలైనంత త్వరలో ఈ సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నరహరి వినోద్ శ్రావణ్, తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు కె.వి శంకర్ ,కొలను ఆనంద్, ముశం చంద్రశేర్, హరిబాబు జగన్ నరసింహ అనేకమంది సామాజిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# భ్రమల బరువు !



ముషీరాబాద్ , మేజర్న్యూస్ ః ఎంతచేసినా, ఎంత చెప్పినా మారని మనుషుల నైజాన్ని కవి ఆర్ద్ర సికింద్రాబాద్ అక్షరీకరించిన తీరు అబ్బురపరుస్తుంది. ఈ కవి భావనలు ఇలా...భ్రమల్నిమోస్తూ ఊహల్ని కౌగిలించుకోవడం సంతోషమే..కలలు కరిగాక సహజీవనం తప్పదు గా..గాయాల్ని ఆహ్వానించాల్సిందే..దిష్టికళ్ళు వేసే ప్రశ్నల్నిభరించాల్సిందే.అచ్చంగా చల్లనిమాటలు ఆచరణకు వచ్చాక వేడెక్కుతాయని తెల్సీ మనసును బాధ మెలిపెడ్తుంది.ఎంతదూరం పారిపోయినా తిరిగి దిగి రావాల్సిందేగా భ్రమలలోకం నుండి..ఎన్నిరాగాలు ఆలపిస్తాం.. ఎన్ని పూలు జల్లుదాం..ఇంతచేసి చేతులు కడిగాక మళ్ళీ పాతగోలే!స్వర్గాల్ని కలలు గను..ఒక్కమెట్టైనా ఎక్కేందుకు ఇష్టపడని మనసులను ఏం చేద్దాం?! మనుషులు మారరు కదా..అది రూఢీ...! భ్రమల బరువును మోయడం కష్ట మే!

# విద్యార్థులకు గుడ్ న్యూస్

## భారత ప్రభుత్వం అందిస్తోన్న ఐటి, కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ కోర్సులు

## రాష్ట్రా వ్యాప్తంగా ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

హైదరాబాద్, మేజర్న్యూస్ : నేషనల్ స్కిల్ అకాడమీ, హైదరాబాద్, భారత ప్రభుత్వ సర్టిఫైడ్ కంప్యూటర్ సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ కోర్సుల ఆన్లైన్ శిక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆన్లైన్ దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. ఈ ప్రోగ్రామ్ ఇంటర్ పాస్, ఎంసెట్ పాస్ అయి ఇంజనీరింగ్ లో చేరే విద్యార్థులు, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ డిప్లొమా చేస్తున్న అభ్యర్థులు, ఇంజనీరింగ్ చేసుతున్న అభ్యర్థులు సరికొత్త సాఫ్ట్వేర్ టెక్నాలజీలలో వారి నైపుణ్యాలను పెంచుకోవడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందిస్తోంది. వివిధ రకాల కోర్సులు: దరఖాస్తుదారులు 50కి పైగా అంతర్జాతీయ సాఫ్ట్వేర్ కోర్సుల నుండి ఎంపిక చేసుకోవచ్చు. వీటిలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, డేటా సైన్స్, బిగ్ డేటా, క్లౌడ్ కంప్యూటింగ్, సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్, పైథాన్, మెషిన్ లెర్నింగ్ మరియు బిజినెస్ అనలిటిక్స్ ఉన్నాయి. అదనపు కోర్సులలో ్రా, ఫుల్ స్టాక్ డెవలప్మెంట్, ప్రాజెక్ట్ మేనేజ్మెంట్, బ్లాక్చెయిన్, డీప్ లెర్నింగ్, , , సెలీనియం, సేల్స్ఫోర్స్, జావా, ఒరాకిల్, , , సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్, సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ మరియు వెబ్ డిజైన్ ఉన్నాయి. కోర్సులు ఈ-లెర్నింగ్ ద్వారా ఆన్లైన్లో శిక్షణ అందించబడుతుంది, తర్వాత పరీక్షలను నిర్వహిస్తారు. విజయవంతమైన అభ్యర్థులు భారత ప్రభుత్వ ఆమోదించిన సర్టిఫికేట్ను అందుకుంటారు. కోర్సు వ్యవధి 2 నెలల నుండి 6 నెలల వరకు ఉంటుంది, సబ్జెక్ట్లో ఇన్ డెప్త్ నాలెడ్జ్ పొందేందుకు విద్యార్థులకు ఇది చక్కటి అవకాశంగా నిలుస్తోంది.ఆర్థిక సహాయం ఈ ప్రోగ్రామ్ యొక్క ప్రత్యేకత ఏంటంటే వెనకబడిన వర్గాల వారికి, దారిద్రరేఖకు దిగువన ఉన్నవారికి ఫీజులో రాయితీ లభిస్తుంది. , , , , , మైనారిటీ కమ్యూనిటీలకు చెందిన వ్యక్తులు, వికలాంగులు (), మహిళా అభ్యర్థులు మరియు మాజీ సైనికులు మరియు వారి పిల్లలు స్వర్ణ భారత్ జాతీయ స్థాయి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం ద్వారా 80% ఫీజు తగ్గింపునకు అర్హులు.అప్లికేషన్ సమాచారం ఆసక్తి గల అభ్యర్థులు .. లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవచ్చు.వివరాలకు ఫోన్ 9505800050, 9505800047 నంబర్లపై సంప్రదించండి

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండండి : కార్పొరేటర్ విజయ శాంతి

## జి. హెచ్. ఎం,సి.ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




ఆల్వాల్,మేజర్ న్యూస్ : సీజనల్ వైద్దుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు, అధికారులకు సూచించారు. ఆల్వాల్ జి. హెచ్. ఎమ్. సి., పారిశుధ్య విభాగాధికారిణి మంజుల ఆధ్వర్యంలో ఏంటమాలజీ, శానిటేషన సిబ్బంది,. కలనివాసుల తో కలసి సీజనల్ వ్యాధులపై అవగాహనకార్యక్రమాన్ని గురువారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా స్థానిక కార్పొరేటర్ చింతల విజయ శాంతి శ్రీనివాస్ రెడ్డి హాజరైయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చినుకు పడితే చాలు ప్రజలకు వణుకు అంటూ ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల వరద నీరు,ఎక్కడైనా మంచినీటి సరఫరా చేసే పైపులు లీకవడం వల్ల మంచినీటిలో కలిసి కలుషితమయ్యే ప్రమాదం ఉందని, ఆ నిరును ప్రజలు తాగడం వల్ల వ్యాధ్దుల భారిన పదే అవకాశం ఉన్నదని, అలాగే నీరు నిలువ ఉండే ప్రాంతాల్లో దోమలు వృాఎద్ధి చెంది కాలానుగుణంగా వచ్చే వ్యాదులు చికెన్ గుణ్య, మలేరియా, టైపాయిడ్, డెంగ్యూ వంటి వ్యాదులు వస్తాయని అందువల్ల ప్రజలు ఈ సీజనల్ వ్యాధ్దుల భారిన పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ అప్రమతంగా ఉండాలని సూచించారు.ప్రతి వారం లో ఒక రోజును డ్రై డే గా పాటించాలన్నారు.అలాగే అధికారులు నిరంతర పర్య వేక్షణ చేస్తూ, చెరువులు, కుంటల్లో గుర్రపు డెక్కను తొలగుస్తూ దోమలను నివారించేందుకు అవసరమైన మందులను పిచికారి చేస్తూ, ఫాగింగ్ చేస్తూ దోమలను నివారణకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని తద్వారా ప్రజలను దోమలభారినుండి కాపాడాలని అన్నారు. నీరు నిలువ ఉండే ప్రాంతాలను, డ్రాగునిటీ పైపు లైన్ ల లీకేజీ లను, మురుగు కాలవాలవల్లో పేరుకుపోయిన వ్యర్థలను ఎప్పటికప్పుడు తొలగిస్తూ, సమస్యలు ఉన్న చోట వెంటనే సత్వర చర్యలు చేపట్టాలని ఆమె కోరారు. అధికారిని మంజుల మాట్లాడుతూ సీజనల్ వ్యాదుల పట్ల అవగాహన కలిగి ఉంటూ జి. హెచ్. ఎమ్. సి. ఇచ్చే సూచనలు పాటిస్తూ సిబ్బందికి, పౌరులు సహకరించాలని కోరారు. ఈ వర్షా కాలంలో కాచి వాడబోసిని నీటిని మాత్రమే త్రాగాలని, వేడి పదార్థలను భజించాలని, నిలువయుంచిన ఆహారం పదార్థలను తినరాదనీ, ముఖ్యంగా ఆరుబయట ఆహారం పదార్థలను తినకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆమె సూచించారు. జ్వరం, తుమ్ములు, నీళ్ల వీరేచనాలు వంటి సమస్యలు ఉంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలను ఆమె తెలిపారు. రాత్ర వేళల్లో నిదరించేటవుడు ఎలాంటి సైడ్ ఎఫెక్టులు లేకుండా దోమ తెరలను వాడాలాన్నారు. ఈ కార్యక్రమంలో మారుతి నగర్ కాలనీ అధ్యక్షులు నవీన్, ఒరేం, గిరి, ఆర్నకొండ, అమలేష్ గౌడ్, వి. ఎన్. రాజు తదుతరులు పాల్గొన్నారు.

# గీతం 15వ స్నాతకోత్సవం ముఖ్య అతిథిగా రామ్ గోపాల్



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ 15వ పట్టాల ప్రదానోత్సవం (స్నాతకోత్సవం) ఈనెల 20న (శనివారం)శివాజీ ఆడిటోరియంలో నిర్వహించనున్నట్టు గీతం హైదరాబాద్ ప్రో.వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డీ.ఎస్.రావు గురువారం విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.ఈ మహత్తరమైన రోజున వివిధ విభాగాలకు చెందిన దాదావు 1800 మంది విద్యార్థులు పట్టాలను. అందుకోనున్నట్టు ఆయన తెలిపారు. ఈ అభ్యర్థులు 2023-24 విద్యా సంవత్సరంలో ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సెర్చ్, ఫార్మసీ, హ్యూమానిటీస్, ఆర్కిటెక్చర్ కోర్సులను గీతం హైదరాబాద్ ప్రాంగణంలో విజయవంతంగా పూర్తిచేసి,డిగ్రీలు పొందేందుకు అర్హత సాధించినట్టు ప్రో వీసీ వివరించారు.గీతం కులపతి డాక్టర్ వీరందర్ సింగ్ చౌహాన్ పర్యవేక్షణలో జరిగే ఈ కార్యక్రమంలో గీతం అధ్యక్షుడు, పార్లమెంటు సభ్యుడు ఎం.శ్రీభరత్ తో పాటు ముఖ్య అతిథిగా బార్క్లేస్ బ్యాంక్ ఇండియా పూర్వ ముఖ్య కార్య నిర్వహణాధికారి (సీఈవో) రామ్ గోపాల్ పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా, గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ లో అత్యాధునికంగా అభివృద్ధి చేసిన సదుపాయాలను రామ్ గోపాల్ ప్రారంభిస్తారని తెలియజేశారు. గీతం 15వ పట్టభద్రుల దినోత్సవానికి సంబంధించిన మరింత సమాచారం కోసం గీతం వెబ్ సైట్.. ను సందర్శించాలని ప్రో.వీసీ సూచించారు.

# జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డ్స్ 2024లో అత్యున్నత గౌరవాన్ని పొందిన కీర్తిలాల్స్



హైదరాబాద్, మేజర్న్యూస్: సాటిలేని హస్తకళా నైపుణ్యానికి, కాలాతీత శోభకీ మారుపేరుగా నిలిచే కీర్తిలాల్స్, జైపూర్లో జరిగిన జ్యువెలరీ ఎమినెన్స్ అవార్డ్స్ (జెఇఎ) 2024లో రెండు ప్రతిష్టాత్మక అవార్డులను గెలుచుకుంది. ఈ బ్రాండ్ అక్కడ జెమ్ ఫీల్డ్స్ కలర్ స్టోన్ బ్రైడల్ జ్యువెలరీ, ఇంకా డైమండ్ బేంగిల్ / బ్రేస్లెట్ అవార్డులను అందుకుంది. ఈ సందర్భంగా కీర్తిలాల్ బిజినెస్ స్ట్రాటజీ డైరెక్టర్ సూరజ్ శాంతకుమార్ మాట్లాడుతూ బ్రాండ్కు ఆభరణాల రూపకల్పనలో నవీకరణ, సృజనాత్మకత, శ్రేష్టతపట్ల వున్న నిబద్ధతకుగాను ఈ అవార్డులు గుర్తింపుగా నిలుస్తాయన్నారు. కీర్తిలాల్స్ సాధించిన ఈ విజయం, సాంప్రదాయం, ఆధునికతల మేలు కలయికతో విశిష్టమైన ఆభరణా లని రూపుదిద్దడంలో ప్రత్యేకతని ఎత్తిచూపుతుందన్నారు. మనసుని దోచుకునే శ్రేష్టమైన నగల్ని రూపుదిద్దడానికి సాంప్రదాయ హస్తకళా నైపుణ్యాన్ని, సమకాలీన డిజైన్లతో మేళవించి కీర్తిలాల్స్ ఎప్పుడూ పరిశ్రమలో సరికొత్త ప్రమాణాల్ని నెలకొల్పడాన్ని కొనసాగిస్తూనే ఉందన్నారు. సున్నితమైన, అతిచక్కటి ఆభరణాల విషయంలో తన సారథ్యస్థానాన్ని మరోసారి దృఢపరుచు కుంటూ పరిశ్రమ సారథిగా కీర్తిలాల్స్ తన స్థానాన్ని పదిలపరుచుకుందని తెలిపారు.

## జూలై,25నుంచి ఆగస్టు,15వరకు మెదడువాపు వ్యాధి నిర్మూలన వ్యాక్సిన్ కార్యక్రమాలు : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః వర్షాకాలంలో డెంగ్యూ,చికెన్ గున్యా,డయోరియా,విష జ్వరాలు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు తగిన అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా టాస్క్‌ఫోర్స్ సమావేశంలో జపనీస్ ఏన్సెఫలిటీస్ వ్యాక్సిన్ పై డి.ఈ.ఓ.,ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ వక్ఫ్ బోర్డు అధికారులతోకల్సి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదడు వాపు వ్యాధి నిర్మూలన టీకా వ్యాక్సిన్ కార్యక్రమం చేపట్టాలని, వర్షాకాలంలో వ్యాధులు ప్రజలకుండా ప్రజలకు గిన అవగాహన కల్పించాలన్నారు. డయోరియా వ్యాధి రాకుండా వేడిచే సి,చల్లార్చిన నీటినే త్రాగాలని,దోమల నివారణకు ఇంట్లోని పూల కుండీలు,ఫ్రిడ్జ్,టైర్లు,కొబ్బరి బొండాల తదితర వాటిలో నీరు నిల్వ ఉండకుండా చూడాలన్నారు. జపనీస్ ఏన్సెఫలిటీస్, డయోరియా,డెంగ్యూ,చికెన్ గున్యాలాంటి విష జ్వరాలు ప్రజలకుండా విద్యార్థులకు, ప్రజలకు తగిన అవగాహన కల్పించాలన్నారు. ఏస్సీ,ఏస్టీ,బి.సి.,మైనార్టీ వసతి గృహాల్లోని పిల్లలకు వ్యాధుల గురించి తగిన అవగాహన కల్పించాలన్ని,వసతి గృహాల్లోని పరిసరాలు,అన్నం తినేటప్పుడు చేతులు కడుక్కోవడం తదితర అంశాలపై విద్యార్థులకు డెమో ద్వారా చైతన్యవంతం చేయాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.జె. వెంకటి ప్రసంగిస్తూ ఆశా వర్కర్ల ద్వారా ఇంటింటికి ఓ.ఆర్.ఎస్.,జింక్ ప్యాకెట్లను అందించడం జరుగుతుందన్నారు. డయోరియా చికిత్స ,నివారణ కేవలం అందించడానికి ప్రత్యేక బృందాలను పంపడం జరుగుతుందన్నారు. గురువారంనుంచి ఇంటింటా జ్వరా సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. 9 నెలలనుంచి 15సంవత్సరాల వయస్సుగల పిల్లలకు జూలై,15నుంచి,ఆగస్టు,15వ తేదివరకు టీకా వ్యాక్సిన్‌ను ఇవ్వనున్నట్లు ఆయన చెప్పారు. జిల్లా విద్యాశాఖాధికారిణి ఆర్. రోహిణి మాట్లాడుతూ జాపనీస్ ఏన్సిపీటీస్‌ప– పిల్లలకు,వారి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తన్నట్లు ఆమె చెప్పారు. జాపనీస్ ఏన్సిపీటీస్ వ్యాధిపై వక్తృత్వ పోటీలు,డిబేట్లు నిర్వహిస్తామని,పాఠశాలల్లో ప్రార్థన సమయంలో వ్యాధుల నివారణపై పిల్లలకు అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. శ్రీకళ, డి.ఎం.హెచ్.ఓ. డా. వెంకటి,,డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, జిల్లా ఏస్సీ,ఏస్సీ,బి.సి.,మైనార్టీ సంక్షేమ శాఖల అధికారులు పెరిక యాదయ్య,జి. ఆశన్న,ఇలియాస్ అహ్మద్,డిప్యూటీ ఈ.ఓ.లు,వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కార్వాన్ నియోజకవర్గం సమస్యలను పార్టీ అధినేత అసదుద్దీన్ ఓవైసీకి విన్నవించిన కార్వాన్ ఎమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్



అబిడ్స్ జోన్ ఇన్‌ఛార్జీ,మేజర్‌న్యూస్ః కార్వాన్ నియోజకవర్గంకు సంబంధించిన పలు సమస్యలను సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు రావడమేగాక, ఆకస్మిక తనిఖీకి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు ప్రిన్సిపల్ సెక్రెటరిల దృష్టికి తీసుకు రావడం జరిగిందని కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్ మోహియుద్దీన్ ప్రత్యేకంగా గురువారం దారుస్సలామ్‌లోని మజ్లీస్ పార్టీ కార్యాలయంలో హైదరాబాద్ ఎం.పి. అసదుద్దీన్ ఓవైసీకి వివరించారు. గోల్కొండ ఏరియా ఆసుపత్రి,బస్తీ దవాఖానా, మందుల నిల్వ,వైరల్ ఫివర్ గురించి తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. గోల్కొండ ప్రభుత్వ డిగ్రీ,జూనియర్ కాలేజీకి ప్రత్యేక నిధుల మంజూరు గురించి విద్యాశాఖ కమీషనర్ దేవదేనాకు వివరించడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్‌కూడ ప్రభుత్వ సూల్క్,ఏరియా ఆసుప త్రినికూడ సందర్శించడం జరిగిందన్నారు. సెవన్ టూంబ్స్ ఈద్గా నిర్వహణ గురించి హెరిటేజీ కమీషనర్ భారతీ హోలికేరితోకూడ చర్చించడం జరిగిందని వివరించారు. పెన్షన్‌పురా ఇద్గా,గ్రేవ్ యార్డుకోసం మరో రెండు ఏకరాల స్థలం అవసరం ఉన్నందున, వక్ఫ్ బోర్డు,రెవెన్యూ,డిఫెన్స్ అధికారులతో సంయుక్తంగా సర్వే నిర్వహించేందుకు తగిన చొరవ తీసుకోవాలని వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మత్ హుస్సేనీకి వివరించడం జరిగిందని ఏమ్మెల్యే వివరించారు. అందుకు ఏం.పి. అసదుద్దీన్ ఓవైసీ ఈ విషయంపై డిఫెన్స్ అధికారులతో చర్చిస్తానని తగిన హామీ ఇచ్చారు.

## ఆషాఢ బోనాలకు సర్వం సిద్ధం : కార్పొరేటర్ ధర్పల్లి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఆషాడ మాసం బోనాలు దృష్టిలో ఉంచుకొని ఆయా కాలనీలో మట్టి కుప్పలు చెత్తాచెదారాన్ని జిహెచ్‌ఎంసి కార్మికులతో తొలగిస్తున్నట్లు జిహెచ్‌ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ లింగోజిగూడ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి తెలిపారు. డివిజన్ పరిధిలోని అల్తాఫ్ నగర్ లో జిహెచ్‌ఎంసి డిప్యూటీ కమిషనర్ జాకియ సుల్తానా శానిటేషన్ డి ఈ వెంకటేశం కాలనీ వాసులతో కలిసి జిహెచ్‌ఎంసి కార్మికుల ద్వారా రోడ్డు వెంట ఉన్న మట్టి కుప్పలను చెత్తాచెదారాన్ని గురువారం తొలగించినట్లు తెలిపారు. రోడ్లపై చెత్త వేయకుండా తడి పొడి చెత్తను వేరు చేసి జిహెచ్‌ఎంసి ఆటోలకు అందించాలని ఆయన కోరారు. డివిజన్ పరిధిలోని ఏ కాలనీలో అయినా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని ఆయన కోరారు. డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంటామాలజీ, విద్యుత్తు, శానిటేషన్ మాన్సూన్, శివ రేజ్, రాంకీ సిబ్బందితోపాటు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## జగన్నాథ రథయాత్రలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం ఫతేనగర్ డివిజన్ పరిధిలోని జింకలవాడ, సమతా నగర్ లో హీరా పంచమి సందర్భంగా నిర్వహించే జగన్నాథ రథయాత్రలో కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాజేశ్వరరావు పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు. తదనంతరం అన్నదాన కార్యక్రమంలో అక్కడికి విచ్చేసినటువంటి భక్తులకు స్వయంగా వడ్డాన చేసి స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ జగత్ ను ఏలే జగన్నాథుడు ప్రపంచంలో ఉన్న ప్రాణకోటిని దయతలిచి, అనుక్షణం రక్షిస్తూ, సుఖసంతోషాలను ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చ నాయకులు రామ్మోహన్, అసెంబ్లీ ఓబిసి మోర్చ కన్వీనర్ సతీష్ గౌడ్, ఫతేనగర్ డివిజన్ నాయకులు యాదగిరి, రమేష్, తులసి రామ్, భాస్కర్, సుకృ్ఎత్ తదితరులు పాల్గొన్నారు.

## 'కురుగంటి కళాక్షేత్రం' 27వ వార్షికోత్సవం నేడు

ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్ ః కురుగంటి కళాక్షేత్రం కురుగంటి చారిటబుల్ ట్రస్టు 27వ వార్షికోత్సవం రవీంద్రభారతిలో ఈనెల 12న (నేడు,శుక్రవారం) మధ్యాహ్నం2 గం.–5గం.లవరకు రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నారు.నాదనీరాజనం, ,రామకథ,నాదనీరాజనం –బ్యాలెట్స్‌లో డా.కుందనిక ప్రతిభ గొప్పది.రాజ్యసభ సభ్యుడు డా.కే.లక్ష్మణ్ ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు.కురుగంటి రాధిక నృత్యగురువు, డైరెక్టర్ తో పాటు డా.కుందనిక శిష్యబృందం చే సాంస్కృతిక సంబరాలు నిర్వహిస్తున్నారు. ఈమేరకు సంస్థ డైరెక్టర్ కురుగంటి రాధిక–డా.కుందనిక ఓ ప్రకటనలో తెలిపారు.



## సహకార యూనియన్ ఛైర్మన్‌గా మానాల మోహన్ రెడ్డి భాద్యతలు స్వీకరణ



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి బషీర్బాగ్లోని సహకార యూనియన్ కార్యాలయంలో గురువారం పూజలు నిర్వహించి తెలంగాణ రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ గా భాద్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి,బోధన్ ఎంఎల్ఏ సుదర్శన్ రెడ్డి,పభ్రుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ,మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్,నిజామాబాద్ పార్లమెంటు బాధ్యులు జీవన్ రెడ్డి , మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరవత్రి అనిల్,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్,మాజీ ఎంపీ రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,పభ్రుత్వ విప్ వేములవాడ ఎంఎల్ఏ ఆది శ్రీనివాస్,రూరల్ ఎంఎల్ఏ భూపతి రెడ్డి,ఏఐసీసీ అబ్జర్వేర్ రోహిత్ చౌదరి,రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందాన్, అగ్రో ఇండస్టిక్ చైర్మన్ కాసుల బాలరాజు,మార్క్ ఫెడ్ చైర్మన్ మర గంగారెడ్డి,గడుగు గంగాధర్,నాగేష్ రెడ్డి,మాజీ అరికెల నర్సారెడ్డి,నిజామాబాద్ నగర అధ్యక్షులు కేశ వేణు,వడ్డేపల్లి సుభాష్ రెడ్డి,మాజీ డిసిసి అధ్యక్షుడు కొమురయ్య,బాల్కొండ సునీల్ రెడ్డి,ఆర్మూర్ వినయ్ రెడ్డి మరియు జిల్లా అనుబంధ విభాగాల అధ్యక్షులు వచ్చి మోహన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వదించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ కష్టపడి పనిచేసిన వారిని గుర్తిస్తుందని అందుకు మోహన్ రెడ్డినే నిదర్శనమని తెలిపారు.పార్టీ కష్టకాలంలో మోహన్ రెడ్డి పార్టీ జెండాను భుజాలపై మోస్తూ కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకున్నారని కొనియాడారు .రేవంత్ రెడ్డి పీసీసీ చీఫ్ గా నియమితులయ్యే ప్రక్రియలో ఆయన పూర్తి మద్దతు తెలిపారని అన్నారు.మోహన్ రెడ్డికి ఇంత గౌరవం దక్కింది అంటే అది ఆయన పార్టీ కోసం పడ్డ కష్టమని చెప్పారు. పెద్దలు సుదర్శన్ రెడ్డి ఎల్లప్పుడూ మోహన్ రెడ్డికి అండగా నిలిచారని గుర్తు చేశారు . చైర్మన్ మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ... రాష్ట్ర చైర్మన్ గా నియమించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలిపారు. తనకు సహకరించిన జిల్లా కాంగ్రెస్ పెద్దలు సుదర్శన్ రెడ్డి ,షబ్బీర్ అలీ ,జీవన్ రెడ్డి,మహేష్ కుమార్ లకు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు. తనకు కల్పించిన బాధ్యతను సక్రమంగా నిర్వహిస్తానని, సహ కార రంగాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకు వెళతానని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో నిజామాబాద్ జిల్లాకు చెందిన వివిధ మండలాల అధ్యక్షులు,బ్లాక్ కాం గ్రెస్ అధ్యక్షులు, నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ స్టేట్ బిసి ప్రధాన కార్యదర్శిగా కే. సత్యనారాయణ



అల్లాపూర్, మేజర్ న్యూస్ : అల్లపూర్ డివిజన్ వాస్తవ్యలు కే సత్యనారాయణ అలియాస్ బాబి తెలంగాణ స్టేట్ బిసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి సెక్రెటరీ పులిగోల్ల శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో కే. సత్యనారాయణ ను ఘనంగా సన్మాంచారు. ఈ కార్యక్రమం లో బిజెపి ప్రధాన కార్యదర్శులు బొంత హరికృష్ణ బిసి సెల్ ప్రెసిడెంట్ కమ్మరి రామకృష్ణ బీజేవైఎం ప్రెసిడెంట్ భాను ఏబీవీపీ మెంబర్ మనీ పాల్గొని సన్మానించడం జరిగింది.

## గుడిమల్కాపూర్ పూల మార్కెట్ సమస్యపై ప్రిన్సిపల్ సెక్రెటరితో చర్చించిన ఎమ్మెల్యేలు మాజీద్ హుస్సేన్–కౌసర్‌మోహియుద్దీన్‌లు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గుడిమల్కాపూర్‌లోగల పూల మార్కెట్ సమస్య గురించి హైదరాబాద్ ఏం.పి. అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాలమేరకు గురువారం నాంపల్లి ఏమ్మెల్యే మాజీద్ హుస్సేన్,కార్వాన్ ఏమ్మెల్యే కౌసర్‌మోహియుద్దీన్‌లు ప్రిన్సిపల్ సెక్రె టరినికల్సి ప్రత్యేకంగా పూల మార్కెట్ విషయంలో నెలకున్న సమస్యలను పూర్తిగా పరిష్కరించేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ సమావేశంలో తమ అభిప్రాయాలను చర్చాలో వివరించారు.

# అంకుర హాస్పిటల్‌ను ప్రారంభించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నరసింహ

## శిశు సంరక్షణ ఆసుపత్రిని ప్రారంభించిన అంకుర హాస్పిటల్, గైనకాలజీ పీడియాట్రిక్ కేర్ అందించడానికి కట్టుబడి ఉంది



సిటీ బ్యూరో, మేజర్ న్యూస్ ప్రతినిధి: మహిళ శిశు సంరక్షణ ఆసుపత్రుల యొక్క ప్రముఖ విశ్వసనీయ చైన్ అంకుర హాస్పిటల్, హైదరాబాద్ నగరంలోని కూకట్పల్లిలో తమ నూతన 120 పడకల హాస్పిటల్ ను ప్రారంభించింది. ఈ హాస్పిటల్ ను తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య, వైద్య,కుటుంబ సంక్షేమ,శాస్త్ర, సాంకేతిక శాఖల మంత్రి దామోదర్ రాజ నరసింహ చేతుల మీదుగా గురువారం ప్రారంభించారు.కూకట్పల్లిలో మహిళలు,పిల్లలకు అత్యున్నతమైన ఆరోగ్య సంరక్షణ సేవలను అందించడంలో ఈ అత్యాధునిక సదుపాయం ఒక ముఖ్యమైన ముందడుగు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మహిళల,శిశు ఆరోగ్య సంరక్షణలో కొత్త బెంచ్మార్క్లను నెలకొల్పినందుకు తీవ్ర అనారోగ్యంతో ఉన్న ఎంతో మంది రోగుల ప్రాణాలను కాపాడినందుకు అంకుర హాస్పిటల్ను ప్రశంసించారు.వీరు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఒక దశాబ్దానికి పైగా అంకితమైన ఆరోగ్య సంరక్షణ సేవలతో, అంకుర హాస్పిటల్ మహిళలు, పిల్లలకు ప్రత్యేక ఆరోగ్య సంరక్షణలను అందించటంలో విశ్వసనీయ పేరుగా ఉద్భవించింది. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్స్ ఫర్ వుమెన్ అండ్ చిల్డ్రన్ 9యం బై అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకుడు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ వున్నం మాట్లాడుతూ, నేడు అంకుర దేశవ్యాప్తంగా తమ రెక్కలను విస్తరించింది,అయితే హైదరాబాద్ నగరంలోని కెపిహెచ్బి లో మేము కార్యకలాపాలు ప్రారంభించాము.మహిళలు, పిల్లలకు విశ్వసనీయమైన పొరుగు ఆసుపత్రిగా ఉండాలనే ఉద్దేశ్యంతో మేము దీనిని ప్రారంభించామన్నారు. అంకురను ఎంచుకునే కుటుంబాల విశ్వాసమే మమ్మల్ని ఇంత దూరం తీసుకువచ్చింది. ఇది మాకు గొప్ప మైలురాయి. వెనక్కి తిరిగి చూసుకుంటే నేడు, మేము, కూకట్పల్లిలోని కొత్త ప్రదేశంలో మరింత పెద్ద కేంద్రంను మరింత అధునాతన సంరక్షణతో తిరిగి ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్,నరసరావుపేట ఎంపీ లావు శ్రీ కృష్ణ దేవరాయులు,శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ,కూకట్పల్లి ఎమ్మెల్యే, మాధవరం కృష్ణారావు,దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి,గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు, ఎమ్మెల్యే మాచర్ల జూలకంటి బ్రహ్మానందరెడ్డి,మాధవరం రోజా దేవి, కార్పొరేటర్లు పాల్గొన్నారు. మహిళలు, పిల్లలకు అత్యున్నత స్థాయిలో సంపూర్ణ ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర హాస్పిటల్ కట్టుబడి ఉంది, వైద్య రంగంలో విశ్వాసం శ్రేష్ఠతకు ఇది తోడ్పడుతుంది. భారతదేశ వ్యాప్తంగా కార్యకలాపాల నిర్వహణతో, అంకుర 9యం బై అంకుర తో ,ఇప్పుడు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర ఒడిశాలో 14ప్రపంచ స్థాయి కేంద్రాలను కలిగి ఉంది. లక్షలాది మంది విశ్వసించే అంకుర,ఇప్పుడు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా సన్నద్ధమైన, డిజిటలైజ్డ్ సెంటర్గా అభివృద్ధి చెందింది, అన్ని వయసుల మహిళలు పిల్లలకు సంబంధించిన పూర్తి ఆరోగ్య సంరక్షణ అవసరాలకు తగినట్లుగా సమగ్ర సంరక్షణను అందిస్తుంది.కొత్తగా ప్రారంభించబడిన హాస్పిటల్ ఆకట్టుకునే రరీతిలో 50,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది, అసాధారణమైన వైద్య సేవలను అందించడానికి కట్టుబడి ఉన్న అంకుర తమ నిబద్ధతను కొనసాగిస్తుంది. 2011లో ప్రారంభమైనప్పటి నుండి, కెపిఎచ్ బి లోని అంకుర హాస్పిటల్, మహిళలు, పిల్లలకు అధిక-నాణ్యత ఆరోగ్య సంరక్షణ సేవలను అందిస్తోంది. లెవెల్ ఐఐఐ ఎన్ఐసియూ,పిఐ సియూ ఆధునిక, సౌకర్యవంతమైన బర్తింగ్ సూట్లు 24 గంటలూ అత్యవసర సంరక్షణ తో సహా ,సరికొత్త సాంకేతికతను హాస్పిటల్ కలిగి వుంది. అదనంగా, ఇది ప్రత్యేకమైన అంబులెన్స్ సేవ నిపుణులైన శిశువైద్యులు, ప్రసూతి వైద్యులు, గైనకాలజిస్టు మహిళలు,పిల్లల కోసం పీడియాట్రిక్ రుమటాలజీ, ఇమ్యునాలజీ, గ్యాస్ట్రో ఎంటరాలజీ,హెమటాలజీ, ఆర్థోపెడిక్స్ ఎండోక్రినాలజీ వంటి అరుదైన స్పెషాలిటీస్ కవర్ చేసే వివిధ సూపర్ స్పెషలిస్టు బృందాన్ని సైతం కలిగి ఉంది. దేశవ్యాప్తంగా ఎన్ఐసియూ ,పీడియాట్రిక్ సర్జరీ, పీడియాట్రిక్ యూరాలజీలో అధిక విజయాలను సాధించటం ద్వారా అంకుర గుర్తింపు పొందింది.విశాలమైన చిన్నారులకు అనుకూలమైన ఇంటీరియర్లు కలిగిన కొత్త కూకట్పల్లి సెంటర్, సౌకర్యవంతమైన వాతావరణంలో అత్యుత్తమ ఆరోగ్య సంరక్షణను అందుకోవడానికి మహిళలు, పిల్లలకు అనువైన ప్రదేశం.గర్భిణీ స్త్రీలు విలాసవంతమైన సౌకర్య వంతమైన బర్తింగ్ సూట్లు, అధునాతన ఔషధ సంరక్షణ అధిక-నాణ్యత గల ప్రినాటల్ పెరినాటల్ కేర్లను పొందవచ్చు. ముఖ్యంగా,ఈ కేంద్రం వాటర్ బర్తింగ్ ను అందిస్తుంది,సహజమైన నొప్పి లేకుండా ప్రసవించే పద్ధతి ఇది. నొప్పిలేకుండా ప్రసవం, సహజ ప్రసవం, సిజేరియన్ విభాగాలు వంటి ఇతర ప్రసవ ఎంపికలతో పాటు, వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా నిపుణుల సంరక్షణ అందించబడుతుంది.

# డెంగ్యూ నివారణకు పటిష్ఠ చర్యలు చేపట్టాలి

## ప్రజలలో విస్తృత అవగాహన కల్పించాలి : జోనల్ కమిషనర్ ఉపేందర్‌రెడ్డి




శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : వర్షాకాలం నేపథ్యంలో ప్రజారోగ్యంపై శ్రద్ధ వహించాలని వ్యాధులు ప్రబలకుండా చూడాలని శేరిలింగంపల్లి జడ్సీ ఉపేందర్రెడ్డి సూచించారు. అత్యంత ప్రధానంగా ఈ సీజన్లో డెంగ్యూ వ్యాధి నిర్మూలనకు పటిష్టమైన చర్యలను చేపట్టాలని పారిశుద్ధ్య ఎంటమాలజీ సహా అనుబంధ విభాగాలు సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. డెంగ్యూ వ్యాధి నివారణపై జోనల్ స్థాయి సమీక్ష సమావేశాన్ని జడ్సీ ఉపేందర్రెడ్డి గురువారం తన ఛాంబర్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్కిళ్లలో డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలను అప్రమత్తం చేయటంతో పాటు తగు అవగాహన కల్పించాలని, ప్రభుత్వ ప్రభుత్వేతర విద్యాసంస్థలలోనూ విస్తృత ప్రచారం చేపట్టాలని జడ్సీ సూచించారు. వర్షపు , మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని, అలాంటి వాటి నివారణకు యుద్ధ ప్రాతిపదికన కృషి చేయాలన్నారు. సెల్లార్లు, వర్షపు నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి తక్షణమే ఎంటమాలజీ సిబ్బందికి సమాచారం అందించాలని, దోమల వ్యాప్తి నివారణకు తగు ఫాగింగ్తో పాటు సంబంధిత చర్యలను నిర్లక్ష్యం చేయవద్దని జడ్సీ ఉపేందర్రెడ్డి స్పష్టం చేసారు. బస్తీ దవాఖానలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రయివేటు దవాఖానలను డీసీలు, వైద్యాధికారులు , ఏఈలు , సందర్శిస్తూ జ్వరం కేసుల నమోదుపై ఆరా తీయాలని ఆదేశించారు. సీజన్ ముగిసే వరకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు అప్రమత్తంగా ఉండి డెంగ్యూ నివారణ చర్యలను అత్యంత పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. ప్రజలు సైతం డెంగ్యూ వ్యాప్తి చెందే కారణాల పట్ల అప్రమత్తంగా పరిసరాల పరిశుభ్రత పాటించాలని జడ్సీ ఉపేందర్రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీలు రజనీకాంతడ్డి, వంశీకృష్ణ, సురేష్, నాయక్, వైద్యాధికారులు , డీపీఓలు, ఎంటమాలజీ విభాగం, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామ్ నగర్ కాలనీ అభివృద్ధికి అసోసియేషన్ కృషి : చాంద్ పాషా



కొండాపూర్ ,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ ఏ బ్లాక్ లో తలెత్తిన పలు సమస్యలను కాలనీ అసోసియేషన్ పరిష్కార దిశగా చర్యలు చేపట్టడం అభినందనీయమని అసోసియేషన్ గౌరవ సలహాదారు చాంద్ పాషా అభినందించారు. కాలనీలో స్కూల్ బస్సుల రాకపోకలకు ఇబ్బందిగా మారిన ర్యాంపులను తొలగించడంతో పాటు డ్రైనేజీ సమస్యలు, వర్షపు నీరు నిల్వకుండా పలు ప్రాంతాల్లోని సమస్యల పరిష్కారానికి అసోసియేషన్ చర్యలు తీసుకుంది. కాలనీ అభివృద్ధిలో అసోసియేషన్ కీలకంగా వ్యవహరిస్తూ, ఇతర కాలనీలకు ఆదర్శంగా నిలవడం హర్షణీయమన్నారు. కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు శివకుమార్, ఇతర సభ్యులు పనులను దగ్గరుండి పర్యవేక్షించారు.

### దుబే కాలనీలో నీటి ఎద్దడి....

# పట్టించుకోని జలమండలి అధికారులు

### ఎన్ని ఫిర్యాదులు చేసినా చలనం కరవు



చందానగర్,మేజర్ న్యూస్ : దుబే కాలనీ నీటి ఎద్దడితో అల్లాడుతోంది. పూర్తి లో ప్రెషర్ తో వాటర్ సప్లై అవుతుండడంతో.. కాలనీవాసుల కనీస అవసరాలు తీర్చుకునేందుకు కూడా నీరు సరిపోయేన్ని రావడం లేదు. దుబే కాలనీలో సుమారు 2 వేల వరకు జనాభా ఉంటుంది. అయితే ఇంత జనాభా ఉన్నప్పటికీ..వీరికి సరిపడ నీటిని సరఫరా చేయడంలో జలమండలి అధికారులు దారుణంగా విఫలమవుతున్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్రాంతమైన దుబే కాలనీకి అవసరమైన మేర వాటర్ సప్లై చేసే విషయంలో జలమండలి అధికారులు అస్సలు దృష్టి సారించడం లేదు. నీటి సరఫరా సమయాన్ని అధికారులు తగ్గించేస్తున్నారు. దీంతో పాటు తక్కువ ప్రెషర్తో నీటిని విడుదల చేస్తున్నారు. ఇదే విషయంపై ఎన్నిసార్లు జలమండలి అధికారులకు పిర్యాదులు చేసినప్పటికీ వారు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫలితంగా తాము తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుబే కాలనీకి సంబంధించిన నీటి ఎద్దడి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నాను.

### సహృదయ వృద్ధాశ్రమానికి

# చిమ్మపూడి ఫౌండేషన్ చేయూత




కూకట్ పల్లి మేజర్ న్యూస్, కెపిహెచ్బి కాలనీ తొమ్మిదవ ఫేజ్ సహృదయ వృద్ధాశ్రమానికి చిమ్మపూడి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మానవసేవే మాధవ సేవ కార్యక్రమంలో భాగంగా నిత్యావసర వస్తువుల ను ఆశ్రమ ఇంచార్జి హకీమ్, నస్రీన్ కి, ఫౌండేషన్ కార్య దర్శి అప్పాజీ శ్రీనివాస్ అందజేశారు. ఇలాంటి సేవా కార్యక్రమం ఈ వారం లో సుమారు 60 ప్రదేశాలలో జరుగుతాయి.వృద్ధులను, దివ్యాంగులను, అనాథలకు కొంతవ రకు చేయూత ను ఇవ్వాలని సంకల్పంతో శివకార్గము చేస్తున్నమని నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీ రామ మూర్తి, ఉపాధ్యక్షులు రవి కుమార్, కోశాధికారి అరుణ్.కుమార్ పాల్గొన్నారు.



యోగి గానం: ఉదయచంద్ర యోగి(భద్రాద్రి) ఆధ్వర్యంలో ఘంటసాల భక్తి,లలిత,విషాద, యుగళ గీతాలాపన తో పాటు ఆధ్యాత్మిక ప్రవచన కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది.యోగి శిష్యబృందం పాల్గొన్నారు.
**–ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్‌న్యూస్**

## న్యాయవాదులపై దాడికి నిరసనగా విధులను బహిష్కరించిన నాంపల్లి బార్ అసోసియేషన్ సభ్యులు

### న్యాయవాదుల రక్షణకు అనుకూలంగా కేంద్రం ప్రత్యేక చట్టంను రూపొందించాలి : పోలీసులకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసనలు



సోమాజిగూడ/ మేజర్ న్యూస్: విది నిర్వహణ లో బాగంగా సిద్దిపేట న్యాయవాది రవి కుమార్ అనే న్యాయవాది పై సిద్దిపేట పోలీస్ స్టేషన్ కి చెందిన ఏ.ఎస్.ఐ ఉమా రెడ్డి అకారణంగా దాడి చేసి తీవ్రంగా గాయరిచారు . ఈ విషయం ను ఖండిస్తూ న్యాయవాదుల రక్షణ గా కేంద్రం ప్రత్యేక చట్టం ను రూపొందించాలి అని కోరుతూ , న్యాయవాది రవి కుమార్ పై చేసిన దాడిని ఖండిస్తూ నాంపల్లి క్రిమినల్ కోర్టులో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులను బహిష్కరించారు. దాడి నీ ఖండిస్తూ పెద్ద ఎత్తున నిరసనలు చేశారు. న్యాయ వాదుల పై రోజు రోజూ కు పెరుగుతున్న దాడులకు రక్షణ గా న్యాయవాదుల రక్షణ చట్టాన్ని వెంటనే తేవాలని ,న్యాయవాదుల కు రక్షణగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని బార్ అసోసియేషన్ అధ్యక్షలు రాజ్ వర్ధన్ రెడ్డి , తెలంగాణా బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులు జితేందర్ రెడ్డి లు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ న్యాయవ్యవస్థ లో బాధితుల కు న్యాయం అందించే కర్తవ్య నిర్వహణలో ముందు వరుసలో న్యాయవాదులు పై దాడులు జరిగితే ఇక సామాన్య ప్రజలకు న్యాయం అందించే దేవరని ప్రశ్నించారు. న్యాయవాదుల పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం లో నాంపల్లి కోర్టు బార్ అసోసియేషన్ కోశాధికారి రామంజనేయులు, సీనియర్ న్యాయవాదులు రాజీ రెడ్డి ,నాగేందర్ ,హనీఫ్ ఖాన్ , నరేంద్ర నాథ్ , గంపా వెంకటేశం ,అమర్ గుప్త,శేఖర్ ,రామాంజనేయులు, కవిత, ఆసిఫ్ , జక్కుల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

## రెయిన్ బజార్ డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే



హైదరాబాద్ మేజర్ న్యూస్ ::యాకుత్ పురా నియోజకవర్గం పరిధిలోని రెయిన్ బజార్ డివిజన్లో పలు కాలనీలలో బస్తేలలో స్థానిక ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మేరాజ్ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. డివిజన్ లోని కాలనీ బస్తీ వాసులతో మామఖ్యమై డివిజన్లోని సమస్యలపై ప్రజలతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మీ గొంతులను వినడం మరియు మెరుగైన అభివృద్ధి పనుల కోసం కలిసి పనిచేయడం ఎంఐఎం పార్టీ యొక్క గుర్తింపు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బజార్ కార్పొరేటర్ వాషయ్ ఉద్దీన్,జిహెచ్ఎంసి అధికారులు,వాటర్ డిపార్ట్మెంట్ అధికారులు, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ అధికారులు, మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి : కొలన్ శ్రీనివాస్ రెడ్డి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖఃసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని వేడుకున్నారు. సకాలంలో వర్షాలు కురిసి పాడిపంటలు సమృద్ధిగా పండాలని కోరుకున్నారు. శాంతియుత వాతావరణంలో బోనాల ఉత్సవాలను జరువుకోవాలని కొలన్ శ్రీనివాస్ రెడ్డి సూచించారు. గురువారం ఆషాడ మాస వారాహి నవరాత్రులులలో భాగంగా 6వ రోజు ఆలయ ధర్మకర్త కొలన్ శ్రీనివాస్ రెడ్డి శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాన్ని దర్శించుకుని వారాహి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## మొక్కలు నాటుదాం – పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం
### వనస్థలిపురం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃపర్యారణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి



వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఉందని కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్‌రెడ్డి తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా గురువారం వనస్థలిపురం డివిజన్ పరిధిలోని మల్లికార్జుననగర్ పార్క్‌లో అధికారులు, కాలనీ వాసులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ప్రేమ్‌కుమార్, వెంకటేశ్వర్‌రావు, రాజేందర్, కొలన్ శ్రీనివాస్‌రావు, భూపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కబ్జాలకు పాల్పడితే ఊరుకునే ప్రసక్తే లేదు :ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణా రావు, స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అధికారులతో కలసి ఫతేనగర్ డివిజన్ లోని జింకలవాడ ప్రభాకర్ రెడ్డి నగర్ బస్తీ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృఎష్ణారావు మాట్లాడుతూ ప్రభాకర్ రెడ్డి నగర్ జింకలవాడ సరిహద్దులో ఉన్న ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురవుతుందని అన్నారు. ఇట్టి భూమిని సర్వే చేయించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చేయమని, ఈ ప్రభుత్వ భూమి నందు బౌండరీలు పెట్టాల్సిందిగా ఎమ్మార్వో, ఆర్ఐ లకు ఆదేశించారు.

## జన రంజకంగా శ్రీ మద్ భగవద్గీత ప్రవచనం

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార



పరిషత్ హైదరాబాద్, వనస్థలిపురం భక్త సమాజం వారి సమర్పణలో గురువారం సాయంత్రం ఎన్జీఓస్‌కాలనీ శ్రీ శివ మార్కండేయ దేవాలయంలో శ్రీ మద్ భగవద్గీత ప్రవచనం జనరంజకంగా సాగింది. ప్రవచన కర్త వద్దిరాజు జనార్దన్ రావు చే నిర్వహించిన ప్రవచన కార్యక్రమం జనరంజకంగా సాగిందని నిర్వాహకులు తెలిపారు.

## ‘రన్నింగ్ బస్సులు వద్దు.. ఆర్టీసీకి కాస్తా బ్రేకులు వేయండి ప్లీజ్..’

### నగర ప్రజల వేడుకోలు..!



ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ః గృహలక్ష్మి ఆర్టీసీ జీరో టికెట్ ఇవ్వడంతో ఫ్రీబస్‌తో మహిళలు సంబరపడ్తున్నారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో ఇదో అపూర్వ పథకమని చెప్పవచ్చు.నగరంలో బస్సులు రన్నింగ్‌లోనే ఉండటం సహజమే.బస్‌స్టాప్స్‌లో సైతం రన్నింగ్ లో ఉంటున్నాయి. కానీ ఫ్రీబస్ వల్ల మహిళలు వెనుక డోర్ నుండి ఎక్కడం, దిగడం చేస్తున్నారు. దీంతో తరచూ ప్రమాదాలు అవుతున్నాయి. వెనుక నుండి బస్ ఎక్కవద్దు, దిగవద్దని చెప్పినా మహిళలు తమ పనుల ఆత్రంలో బస్ ఎక్కుతున్నారు దిగుతున్నారు. ఆర్టీసీ వారు డోర్ల వద్ద పురుషులు, స్త్రీలు అని బొమ్మలు వేసినా మార్పు రావడం లేదు. ఫ్రీటిక్కెట్ వల్ల తరచూ బస్‌లో జరిగే గొడవల నివారణకు, బస్సు సిబ్బందిపై దాడులు జరుగున్న నేపథ్యంలో ఆర్టీసీ కఠినంగా వ్యవహరిస్తుంది. సిబ్బందిపై దాడులు వద్దు –అని బోర్డులు పెట్టారు బస్సులో.పురుషాధిక్యసమాజం కావడం వల్ల ఫ్రీగా బస్సుల్లో మహిళలు ప్రయాణం చేస్తుంటే పురుషులు కొందరు కామెంట్ చేస్తూ అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇది మన సమాజంలో మార్చుకోవాల్సిన అంశంగా ప్రజలు గుర్తించాల్సిన అవసరం ఉంది.ఇది చాలా కీలకం, కొందరు డ్రైవర్లు, కండక్టర్లు కూడా అసహనానికి గురికావడం కన్పిస్తుంది. ఇది మారాల్సిన అవసరం ఉంది. బస్సుల్లో ఫ్రీటిక్కెట్ దృష్ట్యామ బస్సు లో సీట్ల అమరికను మార్చారు. ఇది ఆహ్వానించదగ్గ పరిణామమే. కానీ బస్ ఎక్కే మహిళల కోసం తప్పకా బస్సులు తమ సహజమైన ‘ స్లో రన్నింగ్’–అలవాటును మార్చుకోవాల్సి ఉంటుందని నగర ప్రజలు సూచిస్తున్నారు. ‘రన్నింగ్‌కు బ్రేకులు వేయండీ డ్రైవర్ గారూ’ –అంటూ ప్రజలు వేడుకుంటున్నారు.

## నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన కార్పొరేటర్



హైదరాబాద్ మేజర్ న్యూస్ :: మూసారాంబాగ్ డివిజన్లోని గడ్డినారం మురికివాడలో నూతన సీసీ రోడ్ పనులను ప్రారంభించిన స్థానిక కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి. రాబోయే బోనాల పండుగ సందర్భంగా డివిజన్లోని దేవాలయాల వద్ద పారిశుద్ధ సిబ్బంది తో కలిసి చెత్త తొలగింపు పనులను పరిశీలించారు. బోనాల పండుగ లోవు సీసీ రోడ్డు పనులను నాణ్యత ప్రణాళికతో పూర్తిచేయాలని అధికారులను కాంట్రాక్టర్ ను సూచించారు...



**పుస్తకావిష్కరణ** కోటిపల్లిసుబ్బారావు రచించిన శకున శాస్త్ర సర్వస్వము,శకునాలు వాటి ఫలితాలు–పుస్తకావిష్కరణ త్యాగరాయగానసభలో తెలుగురథం అధ్యక్షులు కొంపెల్లశర్మ ఆధ్వర్యంలో జరిగింది. సోమంచి సత్యనారాయణ,కళావీఎస్‌జనార్ధన వర్తి, దానసూర్యనారాయణ,నూనెవెంకటయ్య, రచయిత సుబ్బారావులు ఈ వేడుకలో పాల్గొన్నారు. **–ముషీరాబాద్,మేజర్‌న్యూస్ ...**

## రాష్ట్ర డిజిపిని కలిసిన ఆప్ నేత డాక్టర్ దిడ్డి సుధాకర్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డిని సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు మాలోతు సురేష్ ను తీవ్రంగా కొట్టిన తోరూర్ ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఆప్ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం డిజిపిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ... తమ పార్టీ విద్యార్థి విభాగం నాయకుడు మాలోతు సురేష్ ను విచక్షణ రహితంగా కొట్టడం నేరమని అన్నారు. సోషల్ మీడియా వేదికగా ఎమ్మెల్యేని ప్రశ్నిస్తే పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించడం స్వేచ్ఛ హక్కును హరించడమే అవుతుందని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర డిజిపి దర్యాప్తు జరిపి తొర్రూరు ఎస్సై పై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేకుంటే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# డ్రగ్స్ ఫ్రీ తెలంగాణలో యువత భాగస్వామ్యం కావాలి

## తెలంగాణ యాంటీ నార్కోటిక్ ఎస్పీ సీతారాం పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణ నవనిర్మాణ విద్యార్థి సేన ( టి ఎన్ వి ఎస్,) ఆధ్వర్యంలో డ్రగ్స్ ఫ్రీ తెలంగాణపై యంగ్ సైరన్ పేరిట బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో గురువారం సదస్సును నిర్వహించారు. టి ఎన్ వి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు టికే శివప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నగరంలోని పలు విద్యాసంస్థల నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముఖ్య అతిథి తెలంగాణ యాంటీ నార్కోటిక్ ఎస్పీ సీతారాం మాట్లాడుతూ.. మాదకద్రవ్యాలకు చెడు వ్యసనాలకు యువత బానిస కావద్దని అన్నారు. ఉన్నత ఆశయాలతో చదువుకొని తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థి దశలోని మత్తు పదార్థాలకు బానిస అయితే నూరేళ్ల జీవితం మధ్యలోనే ముగుస్తుందని హెచ్చరించారు. డ్రగ్స్ అమ్మిన, సేవించిన చట్టరీత్య శిక్షింపబడతారని తెలిపారు. డ్రగ్స్ ఆచూకీ తెలిపిన వారికి రాష్ట్ర ప్రభుత్వం బహుమతులను ప్రకటించిన విషయం విద్యార్థులు తెలుసుకోవాలన్నారు. అధ్యక్షులు టి కే శివప్రసాద్ మాట్లాడుతూ.. విద్యార్థులకు, యువతీ యువకులకు మత్తు పదార్థాల వల్ల జరుగుతున్న ప్రమాదాలను వివరించేందుకు యంగ్ సైరన్ పేరిట కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని మహోద్యమంగా ముందుకు తీసుకెళ్లి అన్ని కళాశాలు, పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. అనంతరం డ్రగ్స్ ఫ్రీ తెలంగాణ యంగ్ సైరన్ పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమ సమన్వయకర్తగా రాము వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ ఎసిపి కె ఎస్ రావు, ఏసీపి సుబ్బరామిరెడ్డి ,న్యూరాలజిస్ట్ డాక్టర్ సునీల్ కే రెడ్డి ,బిఎంఆర్ లా ఆఫీసేస్ ఫౌండర్ అడ్వకేట్ బల్గూరి మురలీధర్ రావు, పీసీసీ మెంబర్ చిట్టెం అభిజయ్ రెడ్డి, బిజెపి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు భీశ్వ ఓం ప్రకాష్, టి ఎన్ వి ఎస్ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు చింతల పవన్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రిషబ్ జైన్, నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్ మరియు విద్యార్థులు, యువతి,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బల్కాపూర్ నాలా-బఫర్ జోన్ చుట్టూ ప్రహారీగోడను నిర్మించాలి : కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్‌న్యూస్‌: బల్కాపూర్ నాలా,గ్రేవ్ యార్డు ఆక్రమణకు గురికాకుండా ఉండేందుకు నాలా చుట్టూ గోడను నిర్మించాలని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం షేక్‌పేట్‌లోని సక్కుబాయి సోసైటీవద్ద ఉన్న నాలాను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బల్కాపూర్ నాలా,గ్రేవ్ యార్డును రక్షించేందుకు నాలా బఫర్‌జోన్ వెంట ప్రహారీగోడను నిర్మించాలని,బల్దియా అధికారులు నాలా వెంట ప్లాంటేషన్,గ్రీనరీతో సుందరీకరణను చేపట్టాలని ఆదేశించారు. 2012లో రెవెన్యూ ద్వారా అప్పగించబడిన 1700 చదరపు గజాల విస్తీర్ణంలో ఉన్న గ్రేవ్ యార్డ్ ప్రహరీ గోడను నిర్మించాలని ఆయన తెలిపారు. సక్కుబాయి సోసైటీ ప్లాట్ యాజమాని మిస్సర్స్ వి.సి.సి. ద్వారా చెత్త డంప్‌ను సొంత ఖర్చుతో వారు తొలగించాలని,లేకుంటే వారికి నోటీసులు జారీ చేయవల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఎస్.ఈ.షేక్‌పేట్ మండల తహసిల్దార్ అనితారెడ్డి,బల్దియా టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ సంపత్, ఈ.ఏ. కిశోర్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# గచ్చిబౌలి డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## గచ్చిబౌలి డివిజన్ నల్లగండ్ల హుడా కాలనీలో పర్యటించిన జెడ్ సి ఉపేందర్ రెడ్డి,కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి



గచ్చిబౌలి,మేజర్ న్యూస్ : గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని నల్లగండ్ల హుడా కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ లో ఉన్న పలు సమస్యలు,చేపట్టవలసిన అభివృద్ధి పనుపలపై జీహెచ్ఎంసీ అధికారులు, కాలనీ వాసులతో కలిసి శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు తమ కాలనీలలో భూగర్భడ్రైనేజీ పైప్ లైన్ ,సీసీ రోడ్డు, ఇంటర్నల్ కనెక్టింగ్ రోడ్స్,మంచినీటి , విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. అనంతరం తమ కాలనీలో ఉన్న పార్క్ స్థలంలో ఓపెన్ జిమ్, చిల్డ్రన్స్ పార్క్, క్రీడా ప్రాంగణం, కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు, ఏర్పాటు చేయాలని కోరుతూ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లకు వినతి పత్రం అందజేశారు.దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారం కోసం కావాల్సిన ప్రణాళికలు రూపొందించాలని జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పర్చే దిశగా పని చేస్తున్నామన్నారు. పక్కా ప్రణాళికతో భవిష్యత్తులో జనాభాకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు.అభివృద్ధి పనులకు నిధుల కొరత లేకుండా ఆదర్శవంతమైన గచ్చిబౌలి డివిజన్ ను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రజినీకాంత్ రెడ్డి,డి ఈ. విశాలాక్షి, రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్,నల్లగండ్ల హుడా కాలనీ అధ్యక్షులు జలేందర్ రెడ్డి, ఉపాధ్యక్షులు రంజిత్ పూరి, కోశాధికారి దొర బాబు, ప్రధాన సలహాదారుడు భారత్ ,కార్యదర్శి సుందర్ లాల్, సంయుక్త కార్యదర్శి కృష్ణ మూర్తి, నల్లగండ్ల హుడా కాలనీ వాసులు, కాశీనాథ్,సురేష్,ఆకాశ్ పూరీ, విశ్వనాథ్,సుందర్ లాల్,దివాకర్,రవి చాగంటి, రాజా రెడ్డి,రవి నేత, శ్రీ హర్ష, భార్గవ్, దొరబాబు, అర్జున్ రావు, మూర్తి, విశ్వనాథం, , హర్ష,జోన్స్, భార్గవ్ సీనియర్ నాయకులు నర్సింగ్ నాయక్,రమేష్, రంగస్వామి, మురళీ, నర్సింగ్ రావు,స్థానిక నేతలు ,పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

### ప్రజావాణిలో వచ్చిన విన్నపానికి

# జిహెచ్ఎంసి పరిష్కారం





హైదరాబాద్ మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): బల్కపూర్ చెరువులో కలుషితమైన నీరు వల్ల కౌసర్ కాలనీ దాని చుట్టుప్రక్కల కాలనీల బోర్లు కూడా కలుషితం అవుతున్నాయని ప్రజావాణిలో కౌసర్ కాలనీ కి చెందిన వారు విన్నవించారు. జూబ్లీహిల్స్ నాలా మురుగు నీరు బల్కపూర్ నాలా వెళుతుంది. తద్వారా కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నట్లు విన్నవించారు.కౌసర్ కాలనీ వాసులు విన్నపాన్ని అత్యవసరమని గుర్తించి బల్కాపూర్ నాలా కొత్త చెరువు వద్ద పూడికతీత పనులు జరుగుతున్నాయి. కొత్త చెరువు సర్ ప్లస్ వాటర్ ను పునరుద్ధరణ చర్యలు కోసం కొత్తచెరువు నుండి బల్కపూర్ నాలా ఔట్ లెట్ వరకు బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయనున్నారు. దీంతో వర్ష కాలంలో వరద ముంపు ఉండదు.

# అమ్మ పేరుతో మొక్కను నాటండి

## కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పిలుపు



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. గురువారం బిజెపి నగర కార్యాలయంలో కేంద్ర మంత్రి ఒక మొక్కను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ పార్టీ పిలువు మేరకు మా కే నామ్ ఏక్ పేడ్ ( చెట్ల పెంపకం ) కార్యక్రమం దిగ్విజయంగా నడిచిందని పేర్కొన్నారు. అనంతరం హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించడంలో మొక్కలు చాలా కీలకంగా ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు అమృాత, ఉమా రమేష్ యాదవ్, నేతలు శ్యామ్ రాజ్, నందకిషోర్, నంద కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వరం

### ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :సీఎం రిలీఫ్ ఫండ్ పేదల పాలిట వారం ఆని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు.చంపాపేట డివిజన్ పరిధిలోని బైరామాల్ గూడ నందు నివాసం ఉంటున్న ఇమ్మిడి.ప్రమీల మోకాళ్ళ నొప్పులతో బాధపడుతూ వైద్యం చేయించుకునే స్థితిలో ఉన్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యే దేవి రెడ్డిని ఆశ్రయించారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వెంటనే అట్టి ఆపరేషన్ కు కావలసిన డబ్బుల వివరాలను ముఖ్యమంత్రి సహాయనిదికి దరఖాస్తు చేయడం జరిగింది.దానికి గాను వారికి 1,00,000(ఒక లక్ష రూపాయలు) ఎల్.ఓ.సీ.చెక్కు మంజూరు కావడం జరిగింది.ఈ సందర్భంగా సుదీర్ రెడ్డి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు సీ.యం.సహాయనిధి దోహదపడుతుంది అని అన్నారు.ఈ పథకం పేదలకు ఓ వరం లాంటిది అని అన్నారు.పేద ప్రజలకు నాణ్యమైన అధునాతన వైద్య సేవలను పొందేందుకు సీ.ఎం.సహాయనిది అండగా ఉంటుంది అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ నాయకులు చీర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధే నా లక్ష్యం

**– కార్పొరేటర్ బానోత్ సుజాత నాయక్**



కర్మన్ ఘాట్, మేజర్ న్యూస్ :హస్తినాపురం డివిజన్ అభివృఎద్దే ప్రధాన లక్ష్యమని కార్పొరేటర్ సుజాత నాయక్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో హనుమాన్ నగర్ లో రోడ్ల నిర్మాణాలకు శంకుస్థాపన చేసినప్పటికీ నిధుల కొరత వల్ల అట్టి పనులు ఆగిపోయాయని కాంగ్రెస్ ప్రభుత్వంలో నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు ఆమె తెలిపారు . అక్షరాల77 లక్షల 30 వేల తో డివిజన్ పరిధిలోని హనుమాన్ నగర్ లో రోడ్ల నిర్మాణానికి పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఇటీవల జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులతో సమావేశం నిర్వహించి డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలపై ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరినట్లు తెలిపారు .ప్రభుత్వం దృఎష్టికి తీసుకువెళ్లి అట్టి సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్ హేము నాయక్, సిబ్బంది ,హనుమాన్ నగర్ సంక్షేమ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, గంధం శ్రీనివాస్ ,షాకీర్, గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ,మమత ,మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకునేందుకు

# ఎమ్మెల్యే దానంకు వినతిపత్రం

సిటీబ్యూరో,మేజర్న్యూస్ః రద్దయిన వి.ఆర్.ఓ.లను తిరిగి రెవెన్యూ శాఖలోకి తీసుకువచ్చి, వారికి సరి సమానమైన హోదా,ప్రమోషన్లు కల్పించి,హైదరాబాద్ రెవెన్యూ వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు తగిన చొరవ తీసుకోవాలంటూ గురువారం ఖైరతాబాద్ ఏమ్మెల్యే దానం నాగేందర్ నివాసానికివెళ్ళి ప్రత్యేకంగా తెలంగాణ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ గోల్కొండ సతీష్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందంకల్సి వినతిపత్రం అందజేశారు. హైదరాబాద్ జిల్లాలో వార్డు స్థాయి అధికారి లేకపోవడంతో ప్రజల ఆర్జీలను సత్వరమే పరిష్కరించేందుకు తగిన వీలుకలుగకపోవడంవల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఏదుర్కొంటున్నారని వారు గుర్తు చేశారు. మండల కార్యాలయాల్లో సరిపడా సిబ్బంది లేకపోవడంవల్ల ప్రజలకు సత్వరమే వివిధ రకాల ధృవీపత్రాలను జారీ చేయడంలో తీవ్ర ఇబ్బందులే కాకుండా వేల కొలది ధృవీకరణ పత్రాలు రావడంతో వాటిని పరిష్కరించడంలో ఉన్న రెవెన్యూ సిబ్బందికి తలకు మించిన భారంగా మారిపోతుందన్నారు. రెవెన్యూ శాఖలో సిబ్బందిని మరింత పెంచి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తగిన చొరవ తీసుకోవాలన్నారు. ఏమ్మెల్యే దానం నాగేందర్నుకల్సిన వారిలో జే.ఏ.సి. చైర్మన్ గోల్కొండ సతీష్,అదనపు సెక్రెటరి జనరల్ పల్లెపాటి నరేష్,వైస్ చైర్మన్ చింతల మురళి,జే.ఏ.సి. నాయకుడు రాము,కోశాధికారి శేఖర్,మేడ్చల్ జే.ఏ.సి.నాయకుడు శ్రీహరి నాయక్ తదితరులు ఉన్నారు.

# ‘చెత్తవేయొద్దు’



ముషీరాబాద్,మేజర్న్యూస్ : అలవాటుగా రోడ్డుపక్కన చెత్త వేయవద్దని జీహెచ్ఎంసీ అధికారులు పేర్కొంటున్నారు. ఈమేరకు సాధారణంగా ప్రజలు చెత్తవేసే స్థలాల వద్ద జీహెచ్ఎంసీ స్వీపర్లు గస్తీ కాస్తున్నారు. దీంతో మంచి ఫలితాలు వచ్చాయని స్వీపర్లు పేర్కొంటున్నారు.బాగ్లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రం లంబాడీ బస్తీ వద్ద గస్తీ కాస్తున్న ఓ స్వీపర్లను ప్రజలు అభినందిస్తున్నారు.

# బిగ్ బాస్ ఓటీటీ 3లో ఉన్న సాయి కేతన్ రావు బర్త్ డే సెలబ్రేషన్స్

**– హైదరాబాద్‌లో జరిపిన బెస్ట్ ఫ్రెండ్ శివంగి**



హైదరాబాద్, మేజర్ న్యూస్ : బిగ్ బాస్ ఓటీటీ 3 లో ఉన్న సాయి కేతన్ రావు బర్త్ డే సెలబ్రేషన్స్ హైదరాబాద్‌లో ఆయన తల్లి, సోదరి మధ్య బెస్ట్ ఫ్రెండ్, సహనటి శివంగి ఖేద్కర్ ఘనంగా జరిపారు. సాయి బిగ్ బాస్ హౌస్‌లో ఉన్నప్పటికీ శివంగి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సాయి కేతన్ రావు, శివంగి ఖేద్కర్ ను అభిమానులు ముద్దుగా సాయిషి అని పిలుస్తూ ఉంటారు. మెహందీ హై రచ్నే వాలీలో వారి కెమిస్ట్రీతో తెరపై మ్యాజిక్ చేశారు. ఇది వృఎత్తిపరమైన విజయాన్ని అందించడమే కాకుండా వ్యక్తిగత బంధాన్ని కూడా ఏర్పరచింది. సాయికి మద్దతు ఇవ్వడానికి శివంగి వీకెండ్ కా వార్ ఎపిసోడ్‌లో బిగ్ బాస్ హౌస్‌ని సందర్శించిన విషయం విదితమే. ఈ సందర్భంగా శివంగి ఒక వీడియో రిలీజ్ చేసింది. ఈ వీడియోలో ఆయన్ను ఆప్యాయంగా ’టుటు’ అని సంబోధించింది. ఆమె మాట్లాడుతూ ’మెనీ, మెనీ హ్యాపీ రిటర్న్స్ ఆఫ్ ది డే, టుటు, ఈ పుట్టినరోజు మీది. కలిసి లేము అని నాకు తెలుసు, కానీ నేను మీ గురించి చాలా గర్వంగా ఉన్నాను. మీరు ట్రోఫీని గెలవాలని కోరుకుంటున్నాను, మీరు కొత్త వ్యక్తిగా బయటికి వస్తున్నారని నాకు తెలుసు, దయచేసి ట్రోఫీని గెలుచుకుని రండి’ అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన వీకెండ్ కా వార్ ఎపిసోడ్‌కు వచ్చినప్పుడు శివంగి ఖేద్కర్ లాకెట్, గొలుసు ధరించారు. సాయి కేతన్ రావు మెడలో కూడా అదే లాకెట్, గొలుసును కొంతమంది బిగ్ బాస్ పోటీదారులు గమనించారు. దీనిపై తోటి కంటెస్టెంట్ చంద్రిక సాయిని ఆటపట్టించింది. పుట్టినరోజు వీడియోలో శివంగి సందేశానికి రొమాంటిక్ టచ్ జోడించి.. ఆ గొలుసును ముద్దాడింది. శివంగి సందేశం చాలా మంది హృఎదయాలను తాకింది. సాయి స్పందన చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ఇది బిగ్ బాస్ హౌస్‌లో ఆయనకు ప్రేరణగా నిలవనుంది. హైదరాబాద్‌లోని ఇంట్లో స్నేహితులు, కుటుంబ



సభ్యులు ఆయన తల్లి సంగీత్త సెగు, సోదరి అదాతో కలిసి ఈ ప్రత్యేక వేడుకను జరుపుకున్నారు. సాయికి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు హృఎదయపూర్వక శుభాకాంక్షలతో మనస్సును హత్తుకునే వీడియోను సృఎష్టించారు. ఈ వీడియోను సోషల్ మీడియాలో పంచుకున్నారు. సంగీత్త, అదా కేక్ కట్ చేసి సాయి పట్ల తమకున్న ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేశారు. తల్లి సంగీత్త పుట్టినరోజు నాడు మొదటిసారిగా లేకపోవడంతో ఆనందంతో కన్నీళ్లు పెట్టుకుంది. ’నా జీవితంలో నువ్వు ఉండడమే నా ఆనందానికి రహస్యం. హ్యాపీ బర్త్ డే డియర్ సన్’ అంటూ భావోద్వేగంతో చెప్పారు. గత పుట్టినరోజుల నుంచి ఉన్న ప్రత్యేక క్షణాలను కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. సాయి ఇనస్టాగ్రామ్ ఖాతా ఇప్పుడు 525కే అనుచరులను కలిగి ఉంది.బిగ్ బాస్ హౌస్ నుంచి సాయి కేతన్ రావు తిరిగి రావడాన్ని చూడటానికి అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. శివంగి సందేశం పునఃకలయిక నిరీక్షణను మరింత పెంచింది. సాయి ఇంటి నుంచి బయటకు వచ్చే క్షణం కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. అయన అభిమానులు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లలో తమ ప్రేమను కురిపించారు. పుట్టినరోజున ట్రెండ్ చేశారు. ఈ సమయంలో అతని ఖాతా 1.1 కోట్ల మంది వీక్షకులకు చేరుకుంది. ఫలితంగా ట్రాఫిక్ 1724 శాతం పెరిగింది.సాయి బిగ్ బాస్ హౌస్‌లో ఉండటంతో తన తల్లి, సోదరి, కుటుంబాన్ని, ప్రాణ స్నేహితులను మిస్ అవుతున్నారు. కానీ బీబీ హౌస్ మేట్స్ పుట్టినరోజు వేడుకలు జరిపి ఆశ్చర్యపరిచారు. ఆ లోటు లేకుండా చేశారు. ఇంట్లో కేక్ తయారు చేశారు. హౌస్ మేట్స్ తమ మధ్య ఉన్న విభేదాలను మరచిపోయి సాయి పుట్టినరోజును జరుపుకున్నారు.

## షౌకత్ ఆలీకి జిల్లా ఉత్తమ ఆరోగ్య అధికారిగా అవార్డు




జవహర్ గర్, మేర్న్యూస్ః జవహర్ నగర్ మున్సిపల్ కార్పోరేషన్‌లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్నతంగా సేవలందిస్తున్న ఎచ్ఈఓ ఎండీ షౌకత్ ఆలీకి ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉత్తమ ఆరోగ్య అధికారిగా అవార్డు వరించింది. ఈమేరకు గురువారం రాష్ట్ర వైద్య , ఆరోగ్య ధికారి డాక్టర్ రవిందర్ నాయక్, జిల్లా మెడికల్ హెల్త్ అధికారి డాక్టర్ రఘునాథ్ స్వామి చేతులమీదుగా అవార్డును షౌకత్ ఆలీ అందుకున్నారు. షౌకత్ ఆలీ గత కొన్ని సంవత్సరాలుగా రోగులకు విషేశ సేవలందిస్తున్నారు. ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి తనకు ఈఅవార్డు అందించినట్లు ఆయన తెలిపారు.

# పుస్తక సంబరం



ముషీరాబాద్/రవీంద్రభారతి,మేజర్న్యూస్ కొక్కుల శివకృష్ణ రచించిన సముద్రనానీల పుస్తకం ఆవిష్కరణసభలో కవితో పాటు మిత్రులు, కుటుంబసభ్యులు పాల్గొన్నారు.కవి రాసిన తొలిపుస్తక సంబరాల్లో వారు పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమం రవీంద్రభారతిలో జరిగింది.

## తూముల రవి కుమార్ పటేల్ ఆధ్వర్యంలో ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం లో ని జూబ్లీహిల్స్ మరియు ఖైర్తబాద్ ఖైరతాబాద్ అసెంబ్లీ లో తూముల రవి కుమార్ పటేల్ ఆధ్వర్యంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కే సురేష్ కుబేరుడు, శ్రీనివాస్ చారి ,ఆదినారాయణ యాదవ్, సాయికుమార్, దొడ్డి మల్లేష్ యాదవ్,జెకే మల్లేష్ ముదిరాజ్ ,అనిల్ కుమార్, వాసుదేవ్ పటేల్ అరవింద్ కుమార్ గౌడ్ ,రాజా కుమార్ వీరందరూ కార్యక్రమంలో పాల్గొన్నారు .బండి సంజయ్ మరిన్ని పదవులు పొందాలని, అయన నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ సంబరాలు చేసుకున్నారు.

## పాత పెన్షన్ విధానాన్ని వెంటనే పునరుద్ధరించాలి : ప్రధాన కార్యదర్శి భరణి




సికింద్రాబాద్ నేచర్ న్యూస్‌బీ కొత్త పెన్షన్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ సికింద్రాబాద్ జోనల్ ప్రధాన కార్యదర్శి భరణి డిమాండ్ చేశారు. సికింద్రాబాద్ రైల్ నిలయం ఎదురుగా ఎన్ ఎఫ్ ఐ ఆర్, దక్షిణ మధ్య రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఆధ్వర్యంలో కార్మికులు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా జోనల్ అధ్యక్షుడు ప్రభాకర్ అంద్రూస్ మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం ఒకవైపు ప్రైవేటీకరణ, మరొకవైపు కార్పోరేటికరణ పేరుతో కార్మిక వ్యతిరేక విధానాలు అమలుపరుస్తుందని ఆరోపించారు. కాబట్టి కార్మికులందరూ ఈ యొక్క విధానాలను అర్థం చేసుకొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని పిలుపునిచ్చారు.